# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శనివారం 17 ఫిబ్రవరి 2024


## వైకాపా, టీడీపీ, జనసేనలు బీజేపీకి బానిసలు

వేంపల్లె, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త



రాష్ట్రానికి చెందిన వైకాపా, టీడీపీ, జనసేన పార్టీలు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి బానిసలు అని మాజీ రాజ్యసబ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ మీడియా చైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి అన్నారు. శుక్రవారం వేంపల్లెలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పై మూడు పార్టీలు బీజేపీ చేతిలో కీలుబొమ్మలుగా మారడం శోచనీయం అన్నారు. బీజేపీ ప్రభుత్వం ఏపీకి తీరని ద్రోహం చేసిందన్నారు. ప్రత్యేకహోదాకు పంగనామాలు పెట్టిం దన్నారు. రాయలసీమ, ఉత్తరాంధ్రలకు ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీలకు తిలోద కాలు ఇచ్చిందన్నారు.



శుక్రవారం ఉదయం విజయవాడలో రాష్ట్ర టిడిపి అధ్యక్షులు అచ్చంనాయుడును ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి దుశ్శాలువతో సన్మానించిన రాయచోటి నియోజకవర్గ టిడిపి యువనాయుడు మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

### శ్రీ లక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో

# అంజాద్‌బాష ప్రత్యేక పూజలు





కడప ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

తిరుమల తొలి గడపగా ప్రసిద్ధిగాంచిన.. దేవుని కడప శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని ఉప ముఖ్యమంత్రి ఎస్ బి అంజాద్ భాష సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవుని కడప శ్రీ వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్స వాల ప్రారంభోత్సవ పూజలు శుక్రవారం వైభవంగా ప్రారంభ మయ్యాయి. ఉత్సవాల ప్రారంభం సందర్భంగా.. మధ్యాహ్నం వైభవంగా నిర్వహించిన రథో త్సవ కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మైనార్టీ సంక్షేమ మంత్రి వర్యులు ఎస్ బి అంజాద్ భాష హాజరై.. పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరిం చారు. ప్రతి ఏడాది ఇక్కడ జరిగే బ్రహ్మోత్సవాలతో జిల్లా కీర్తి నలు మూలల వ్యాపిస్తుందన్నారు. పండుగలు, ఉత్సవాలు, మన సంస్కృతి సంప్రద యా లను నలుదిక్కులా పరిమళింపజేస్తాయన్నారు. కార్యక్రమంలో అంజాద్ తోపాటు మార్కెట్ యార్డ్ చైర్మన్ బంగారు నాగయ్య యాదవ్, కార్పొరేటర్లు షేక్ పాల్గొన్నారు.

# జగనన్న తోడు లక్ష్యాన్ని ఛేదించాలి

### బ్యాంకర్ల సమావేశంలో కలెక్టర్ విజయ్‌రామరాజు

కడప ఫిబ్రవరి 16, ప్రభాతవార్త






రాష్ట్ర ప్రభుత్వం చిరు వ్యాపారులు, సంప్రదాయ వృత్తి వ్యాపా రుల ఆర్థిక బలోపేతం కోసం.. ఎంతో ప్రధాన్యతో అమలు చేస్తున్న "జగనన్న తోడు" పథకం 9వ విడత లక్ష్యాన్ని ఛేదించాలని జిల్లా కలెక్టర్ వి. విజయ్‌రామరాజు ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో.. "జగనన్న తోడు" 9వ విడత లక్ష్యంపై డీఆర్డీఏ, మెప్మా, బ్యాంకు అధికారులతో కలెక్టర్ వి.విజయ్ రామ రాజు సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ముఖ్యంగా జిల్లాలో 9వ విడత "జగనన్న తోడు" రుణ లక్ష్యాన్ని ఛేదించేలా చర్యలు చేపట్టాలన్నారు. కాగా జిల్లాలో 9వ విడతలో 10,290 మంది చిరు వ్యాపా రులకు రూ. 10.29 కోట్ల "జగ నన్న తోడు" రుణ లక్ష్యాన్ని ఆయా బ్యాంకులకు నిర్దేశించడం జరిగిందన్నారు. అందుకు అన్ని బ్యాంకులు కూడా సహకా రం అందిం చాలన్నారు. మండలం వారీగా ఆయా బ్యాంకు శాఖలకు కేటాయించిన రుణ లక్ష్యాన్ని ఈ నెలలోపే పూర్తయ్యేలా చూడాలన్నారు. 'జగనన్న తోడు' పథకం ఉద్దే శ్యం ప్రకారం.. ఎటువంటి పూచీకత్తు లేకుండా నిరుపేద చిరువ్యాపారులకు సాంప్రదాయ వృత్తివ్యాపారులకు ఆర్థిక సహాయంగా రూ. 10,000లను 12 నెలవారీ వాయిదాలలో చెల్లించే విధంగా బ్యాంకుల ద్వారా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఋణా న్ని అందజేస్తుందన్నారు. ఈ ఋణం పై వడ్డీని కూడా రాష్ట్ర ప్రభుత్వం లబ్దిదా రునికి పూర్తిగా రీయింబర్స్ చేస్తుందన్నారు. షెడ్యూల్ ప్రకారం క్రమం తప్పకుండా ఋణం, వడ్డీని తిరిగి చెల్లిం చిన లబ్దిదారులందరికీ, రాష్ట్ర ప్రభుత్వం మరలా కొత్త ఋణాలను సులభంగా అందేలా చూస్తుందన్నారు. ఈ పథకం క్రింద అర్హులైన ప్రతి ఒక్కరినీ గుర్తించి, వారికి రుణం అందేలా చర్యలు చేపట్టా లన్నారు. బ్యాంకు అధికారులు కుడా ఆయా బ్యాంకు శాఖాలకు కేటాయించిన లక్ష్యాన్ని ఛేదించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా అమలు చేస్తున్న పిఎం విశ్వకర్మ పథకం అమలుపై మెప్మా, డిఆర్డీఏ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి.. అర్హులను ఎంపిక చేసి వారికి బ్యాంకుల ద్వారా రుణ సదుపాయం కల్పించాలన్నారు. జిల్లాలో పేదరిక నిర్మూలన, మహిళా అభివృద్ధి.. పొదుపు సంఘాల పటిష్ఠతతోనే సాధ్యం అవుతుం దన్నారు. సభ్యులం దరికీ పెన్షన్లు, ఆరోగ్యశ్రీ కార్డులు, నివాస గృహాలు అందు తున్నాయా లేదా అనే అంశాలను అడిగి తెలుసుకున్నారు. స్వయం సహా యక సంఘాల ద్వారా.. ప్రాథమిక సెక్టారులోని వ్యవసాయం, ఇండస్ట్రీ యల్, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేసేందుకు ప్రోత్సహించాలన్నారు. డీఆర్డీఏ, మెప్మా సిబ్బంది ప్రతి ఒక్కరూ గ్రూప్ ఫార్మేషన్, ఫైనాన్సింగ్, గ్రౌండింగ్, బుక్ కీపింగ్ మొదలైన ప్రక్రియలను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో డీఆర్డీఏ పీడి ఆనంద్ నాయక్, మెప్మా పీడి సురేష్ రెడ్డి, ఎల్డిఎం దుర్గా ప్రసాద్, బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

# ఆనాటి ఆదర్శ రాజకీయం కనుమరుగు..!

### నేతలు... కార్యకర్తలలో కొరవడుతున్న అంకితభావం...దెబ్బతింటున్న ప్రజాప్రయోజనాలు

అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త

స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి తీసుకుంటే జిల్లాలోనే ఆదర్శవంత రాజ కీయాలు కొనసాగిన చరిత్ర రాజంపేటకుంది. ఆధిపత్య పోరుతో ఉమ్మడి కడప జిల్లాలో ఫ్యాక్షన్ రాజకీయాలకు పూర్తి భిన్నంగా ఇక్కడి రాజకీయాలుండేవి. రాష్ట్ర రాజకీయాల్లో చక్రం తిప్పిన ఎందరో హేమాహేమీలు ఇక్కడి రాజకీయాలకు వన్నె తీసుకురావడం జరిగింది. నీతి, నిజాయితీతో పాటు అవినీతి, అక్రమాలను దరికి రానివ్వకుండా అభివృద్ధి, సంక్షేమం, ప్రజాప్రయోజనాలకే పెద్దపీట వేస్తూ కక్షలు, కార్పణ్యాలు, దాడులు, ప్రతిదాడులు, బాంబులు, హత్యలు, ప్రతిహత్య లకు దూరంగా, ప్రశాంతతకు అలంబనగా రాజకీయాలను నడుపుకుంటూ వచ్చా రు. ఎన్నికల సమయంలో మినహాయించి మిగిలిన సమయంలో స్నేహపూరిత వాతా వరణం ఇక్కడి రాజకీయంలో నియోజకవర్గస్థాయి నేత నుండి క్రిందిస్థాయి కార్య కర్త వరకు ఉంటూ వచ్చిందంటే అతిశయోక్తి కాదు. కులాలకు, మతాలకు అతీ తంగా, ఎలాంటి భేషజాలు చూపకుండా ఆదర్శవంత రాజకీయాలు నడిపిన వారి లో రాజంపేట సమితి అధ్యక్షుడిగానే కాకుండా 1962లో రాజంపేట శాసన సభ్యుడిగా ఎన్నికైన స్వర్గీయ కొండూరు మారారెడ్డి, స్వతంత్ర పార్టీ తరపున 1967, 1972, తెలుగుదేశం పార్టీ తరపున 1985లలో రాజంపేట శాసన సభ్యుడిగా ఎన్నికైన బండారు రత్నసబాపతిలు అగ్రభాగాన నిలుస్తారు. 1967, 1971, 1977, 1980 సంవత్స రాలలో జరిగిన పార్లమెంటు ఎన్నికలలో ఎన్నికైన పోతురాజు పార్థసారధి అతి సామాన్యుడిగా, గర్వాతిశయాలకు దూరంగా ప్రజా ప్రయోజనాల కోసం పనిచేయడం జరిగింది. రాజంపేట సమితి అధ్యక్షుడిగానే కాకుండా రాజంపేట సర్పంచ్‌గా అనేకమార్లు పనిచేసిన పోలా వెంకటరెడ్డి నిజా యితికి మారుపేరుగా నిలిచారు. వీరంతా ప్రభుత్వ ఆస్తులను, ప్రజాధనాన్ని సొంత ఆస్తిగా భావిస్తూ రక్షించడంలో క్రియాశీలక పాత్రను పోషించడంలో తన మన అనే బేధభావంను చూపేవారు కాదు. తప్పు చేస్తే ఎంతటి స్థాయి వానినైనా సహించేవారు కాదు. అప్పట్లో ఆయా పార్టీల కార్యకర్తలు కూడా తమ పార్టీ పట్ల అంకితభావంతో పార్టీ ప్రతిష్టను పెంచేందుకు కృషి చేసే తత్వంతో ముందు కెళుతూ వచ్చారు. స్వప్రయోజనాల కంటే తమ ప్రాంత అభివృద్ధికే ప్రాధాన్యత ఇచ్చేవారు. ఇందు వల్ల అన్ని వర్గాల ప్రజల ప్రయోజనాలకు విఘాతం కలిగే పరిస్థితి ఉండేది కాదు. తాజా రాజకీయ పరిస్థితులను పరిశీలిస్తే నాటి రాజకీయ వాతావరణం పూర్తిగా కనుమరుగైంది. 80శాతం నేతలలో అంకితభావం లేదు. స్వప్రయోజలకు ప్రాధాన్యత ఇచ్చే సంస్కృతి రోజు రోజుకు ఎక్కువవుతూ ప్రజా ప్రయోజనాలు పూర్తిగా గాలికి వదిలేసే నేతలు, కార్యకర్తల శాతం ఇక్కడి రాజ కీయాలలో పెరుగుతూ, ప్రజా ప్రయోజనాలు పూర్తిగా దెబ్బతింటుండడం దుర దృష్ట కరం. స్వర్గీయ ఎన్.టి.ఆర్‌ను 1984లో బర్తరఫ్ చేసినప్పుడు తెలుగు దేశం పార్టీ కార్యకర్తల ఆగ్రహానికి జిల్లాలోనే అధికంగా అప్పట్లోనే రూ.8 కోట్లకు పైగా ఆస్తినష్టం జరిగిందంటే ఈ పార్టీకి ఏ స్థాయిలో అంకితభావం కలిగిన కార్య కర్తలు, నేతలు ఉండి ఉన్నారో అర్థం చేసుకోవచ్చు. ప్రస్తుతం నేతల మొదలు కార్యకర్తల వరకు ఎవ్వరికి వారు యమునా తీరు అన్నట్టుగా పార్టీ కార్యక్రమాలు కొన సాగు తున్నాయి. కొత్తగా రాజకీయ చిత్రపటంలోకి వచ్చిన జనసేనలో అంకిత భావం కలిగిన నేతలున్నా ఇంకా ఈ పార్టీ సంస్థాగతంగా ఎదగాల్సి ఉంది. ఎన్ని కల వరకే హడావుడి అన్నట్టుగా రాజకీయం చేరుకుంది. అధికార వైకాపాలో మిగతా పార్టీలతో పోలిస్తే కార్యకర్తలు, నేతలు ప్రస్తుత పరిస్థితి వరకు అంకిత భావంతోనే ము ందుకెళుతున్నారు. కమ్యునిస్టు పార్టీల విషయానికి వస్తే పేద, బడుగు కార్మిక కర్షక కష్టాలకు మేమున్నామంటూ కొద్దిమంది కార్యకర్తలతోనే పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తూ అధికార వ్యవస్థతో పాటు ప్రజా ప్రతినిధులను గడగడలాడించిన చరిత్ర రాజంపేట కమ్మునిస్టు నేతలకు, కార్యకర్త లకు ఉంది. కడపజిల్లాలోనే భారత కమ్మునిస్టు పార్టీలో ఉద్దండులైన నరసింహా రెడ్డి, మలిశెట్టి చిన్నయ్య, కమ్మ బ్రదర్స్ తదితర నేతలు రాజంపేటలో పార్టీని ముందుకు నడిపించడం జరిగి ంది. కారణాలు తెలియదు కాని గత ఏడెనిదేండ్లుగా కమ్యునిస్టు పార్టీలైన సిపిఐతో పాటు సిపిఎం పార్టీల కార్యకలా పాలు గతంతో పోలిస్తే 90 శాతానికి పడిపోయాయి. అయితే ఈ పార్టీల అనుబంధ విభాగాలైన విద్యార్థి, కార్మిక సంఘాలు పోరాటపటిమను కనపరుస్తున్నాయి. బిజెపి విషయా నికి వస్తే అంటురోగం ఒకరి నుండి మరొకరికి అంటు కున్నట్టుగా ఎంతో అంకితభావంతో ముందుకు నడిచిన ఈ పార్టీలో కూడా నేతల మధ్య అంతర్గత విభేదాలు మొదలై గతానికి భిన్నంగా ఈ పార్టీలో కూడా అంకితభావం లోపిస్తు న్నది. మొత్తానికి రోజురోజుకు అంకితభావం లోపిస్తుం డడంతో రాజంపేట రాజకీయం గతానికి భిన్నంగా ముందుకెళుతున్నదని చెప్ప వచ్చు. ఇందువల్ల ప్రజా ప్రయోజనాలు పట్టించుకునే కార్యకర్తలు, నేతల శాతం తగ్గిపోతున్నది.

# ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ త్వరగా పూర్తి చేయండి

### అన్నమయ్య జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిశోర్

రాయచోటి ఫిబ్రవరి 16, ప్రభాతవార్త




జిల్లాలో ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీని త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం విజయవాడ నుంచి రెవెన్యూ, రీసర్వే మూడవ దశ, ఇనామ్ అసైన్డ్ భూములు, మూడవ దశ రీ సర్వే, ఉపాధి హామీ, కరువు మండలాల్లో వేతన ఉత్పత్తి తాగునీరు సరఫరా, వైద్య ఆరోగ్యం కుటుంబ సంక్షేమంలో భాగంగా జగనన్న ఆరోగ్య సురక్ష రెండవ దశ క్యాంపుల నిర్వహణ, ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ తదితర అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. రాయచోటి కలెక్టరేట్ నుంచి కలెక్టర్ అభిషిక్త్ కిషోర్, జెసి ఫర్మన్ అహ్మద్ ఖాన్, డిఆర్ఓ సత్యనారాయణ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనం తరం అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో జగనన్న ఆరోగ్య సురక్ష రెండవ దశ కార్యక్రమాలను మరింత పటిష్టవంతంగా నిర్వహించి ప్రతి ఒక్కరికి వైద్య సేవలు అందేలా చూడాలన్నారు. ఆరోగ్య సురక్ష కార్యక్రమాల ఓపి సంఖ్యను పెంచా లన్నారు. ప్రతి ఒక్కరికి వైద్య పరీక్షలు చేసి అవసరమైన వారిని ఆరోగ్యశ్రీ కింద రెకమెండ్ చేయాలన్నారు. దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు వాడాల్సిన మందుల వివరాలను జగనన్న ఆరోగ్య సురక్ష క్రింద ఆన్లైన్ లో అప్లోడ్ చేస్తే సదరు వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వమే ఉచితంగా మందులను నేరుగా ఇంటికి పంపుతుందని ఈ విషయంపై ప్రజలలో విస్తృత అవగాహన కల్పించాలన్నారు. కంటి వెలుగు పథకంలో భాగంగా రెఫరల్ చేయబడిన వారికి అద్దాల పంపిణీ వందశాతం పూర్తి చేయాలన్నారు. నులి పురుగుల నివారణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, జిల్లాలో టాస్క్ ఫోర్స్ కమిటీ మీటింగ్ ఏర్పాటు చేయాలని తెలిపారు. రెవిన్యూ అంశంలో భాగంగా చుక్క ల భూములు, ఇనాం భూములను మార్గదర్శకాల మేరకు పరిష్కరించాల న్నారు. ఈ అంశంలో పెండింగ్ పనిని త్వరగా పూర్తి చేయాలన్నారు. జిల్లాలో మూడవ దశ రీ సర్వేలో సుమారు 20 వేల పైగా ఎకరాలు సర్వే ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. నవరత్నాలు పేదలందరికీ ఇల్లు అంశంలో భాగంగా ప్రతి సచివా లయంలో రిజిస్ట్రేషన్లు త్వరితగతిన పూర్తి చేయాలని చెప్పారు. పంచాయతీ సెక్రెట రీలు రిజిస్ట్రేషన్ పటిష్టంగా నిర్వహించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో త్రాగునీటి సరఫరా అంశంపై సిపిడబ్ల్యూ పథకం అమలలో ఎటువంటి లోటుపాట్లు ఉండరా దని... వ్యవస్థను పటిష్టంగా నిర్వహించాలన్నారు. ఆయా శాఖలు ప్రభుత్వ పథకాల అమలులో నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# వ్యవసాయ అనుబంధ రంగాలను పటిష్టం చేయండి

### వ్యవసాయ సలహా మండలి సమావేశంలో అధికారులను ఆదేశించిన జెసి గణేష్‌కుమార్

కడప ఫిబ్రవరి 16, ప్రభాతవార్త



వ్యవసాయ, అనుబంధ రంగాలను పటిష్టం చేసి.. రైతులను లాభాల బాటలో నడిపించి ఆర్థికంగా బలో పేతం చేయాలని జేసీ జి. గణేష్ కుమార్ జిల్లా వ్యవ సాయ సలహా మండలి సభ్యులను ఆదేశించారు. శు క్రవారం స్థానిక కలెక్టరేట్ లోని స్పందన హాలులో.. జిల్లా వ్యవసాయ అధికారి ఐ. నాగేశ్వరరావు అధ్యక్షతన జిల్లా వ్యవసాయ సలహా మండలి సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జేసీ గణేష్ కుమార్ ముఖ్య అతిథిగా హాజ రయ్యారు. ఈ సందర్భంగా జేసీ గణేష్ కుమార్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వ ఆశయాలకు అనుగు ణంగా వ్యవసాయ రంగంలో రైతులు లాభాల బాటలో నడి చేలా ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సూచించారు. 2023-24 సంవత్సరానికి సంబంధించి రబి సీజన్లో సాధారణ సాగు విస్తీర్ణం 1.49 లక్షల హెక్టార్లకు గాను 1,12,761 హెక్టార్లలో సాగు చేయడం జరిగిం దన్నారు. 2023-24 సంవత్సరానికి సంబంధించి రబి సీజన్లో లక్ష్యానికి మించి 104.96 శాతం ఈ-క్రాప్ నమోదైనట్లు తెలిపారు. 2023-24 సంవత్సరానికి సంబంధించి ఖరీఫ్ రబి సీజన్లో 2,28,530 మంది రైతులకు గాను 81 శాతం క్రాప్ లోన్, టర్మ్ లోన్ మంజూరు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో 2022 సం.గాను క్రాప్ ఇన్సూరెన్స్ కింద 78,659 రైతులకు వెదర్ బేస్డ్ స్కీం కింద రూ. 203,50,46,987 లను మంజూరు చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభు త్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ వ్యవసాయరంగానికి పెద్దపీట వేస్తోం దన్నారు గ్రామాల వారీగా.. ఆర్బికేల పరిధిలో వ్యవసాయ సహాయ కులు సీజన్ వారీగా ఆయా ప్రాంతా ల్లో పండించే పంటలు, వాటికి ఆశించే చీడ పీడలు, తెగుళ్ల నివారణ, ఆయా పైర్లకు అందాల్సిన పోషక విలు వలు, ఎరువుల వాడకం మొదలైన ప్రక్రియల నిర్వహ ణపై.. ముందస్తుగా రైతులకు అవగాహన కల్పించాలని తెలియ జేసారు. అంతకు ముందు.. వ్యవ సాయ శాఖ జిల్లా అధికారి నాగేశ్వరరావు మాట్లాడుతూ.. జిల్లాలో వ్యవ సా య, అనుబంధ శాఖల శాఖలు సాధించిన ప్రగతి ని, ప్రభుత్వం రైతులకు అందిస్తున్న సంక్షేమ పథకాల అమలను, ఆర్బికేల సేవలను సమావేశంలో వివరించారు. గత సమావేశంలో సభ్యులు లేవనెత్తిన.. పలు అంశాలకు సంబంధించి ఆయా శాఖల అధికారులు వివర ణలు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి నాగేశ్వరరావు, ఎపిఎంఐపి పీడి రవీంద్రరెడ్డి, సీఎం ఎన్ఎఫ్ (ప్రకృతి వ్యవ సాయం) డిపిఎం రామకృష్ణ, డీసిఒ సుభాషిణి, ఎల్డిఎం దుర్గా ప్రసాద్, మైనర్ ఇరిగేషన్ అధికా రులు, పట్టు పరిశ్రమశాఖ ఏడి శ్రీనివాసులరెడ్డి, ఉద్యానశాఖ, మత్స్యశాఖ, సహకార, సివిల్‌సప్లై, అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమం, అభివృద్ధి చూసి ఓటెయ్యండి

### ఎమ్మెల్యే రాచమల్లు విజ్ఞప్తి

ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త



ప్రొద్దుటూరులో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అమలు చేసిన సంక్షేమం అభివృద్ధి చేసి వైసీపీకి ఓటెయ్యాలని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని 1వ వార్డులో వైసిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో మహర్షి విద్యామందిర్ నుండి, మరోపక్క ఎమ్మెల్యే సతీమణి రాచమల్లు రమాదేవి ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సంధర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అమలు చేసిన సంక్షేమ పథకాల, నియోజికవర్గంలో చేసిన అభివృద్ధికి సంబంధించిన కరపత్రాలను అందజేస్తూ వైసీపీకి ఓటు వేయాలని ఆయన అభ్యర్థించారు. ఈ సంధర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సంక్షేమ పథకాల వల్ల ప్రజలకు చేకూరిన లబ్దిని వివరించారు. అలాగే నియోజికవర్గంలో రాష్ట్ర ప్రభుత్వ నిధుల నుండి చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, కూరగాయల మార్కెట్, కొత్తబస్టాండ్ నిర్మాణం, వైయస్సార్ ఇంజనీరింగ్ కళాశాల మౌలిక వసతులు ఏర్పాటు, ఆసుపత్రి అభివృద్ధి, ఎస్సీ ఎస్ఆర్ డిగ్రీ కళాశాలకు నిధుల మంజూరు, కాలువలు ఆధునీకరణ, త్రాగునీటి పైప్‌లైన్ మార్చుట అమృత్ పథకం ద్వారా 150కోట్లతో పట్టణంలో త్రాగునీటి సమస్యను అధిగమించుట లాంటి వాటి గురించి, మున్సిపల్ పరిధిలో 120 కోట్లతో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు ఏర్పాటు పూర్తి చేసిన వైనాన్ని ప్రజలకు వివరించే ప్రయత్నం చేశామన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే రాచమల్లు తనయుడు విష్ణువర్ధన్ రెడ్డి, వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసిం హారెడ్డి, కౌన్సిలర్ పందిటి సరోజమ్మ,మండల అధ్యక్షులు సానబోయిన శేఖర్ యాదవ్, వైసీపీ పట్టణ అధ్యక్షులు కామిశెట్టి బాబు, కౌన్సిలర్లు, ప్రజాప్రతి నిధులు, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్లు, వైసీసీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డ్వాక్రా మహిళలకు జగనన్న ఆసరా : ఎంపీ

రైల్వేకోడూరు అర్బన్, ఫిబ్రవరి 16,ప్రభాతవార్త:



డ్వాక్రా మహిళలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆసరాగా నిలిచా రని, ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి అన్నారు. తహల్దారు కార్యాలయ సమావేశ మందిరంలో నాలుగో విడత ఆసరా కార్యక్రమాన్ని ఆయన ప్రారం భిం చారు.ఈ సందర్భంగా మిథున్ రెడ్డి మాట్లాడుతూ గత ఎన్నికలకు ముందు జగనన్న ఇచ్చిన హామీల్లో భాగంగా డ్వాక్రా మహిళలకు నాలుగో విడత ఆసరా పథకం కింద రుణమాఫీ సంభందించి నగదును మహిళల ఖాతాల్లో జమ చేస్తారని అన్నారు. డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలు అందజేసి వారిని ఆర్థికంగా ఎదిగేందుకు జగనన్న ప్రభుత్వం ముందుందని అన్నారు.అనంతరం ప్రభుత్వ కొరముట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలకు అగ్ర తాంబూలాన్ని ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఏర్పాటు చేశారని, ముఖ్యంగా మహిళ లను ఆర్థిక శక్తిగా ఎదిగే విధంగా ఆయన పలు రకాల పథకాలను ప్రవేశపెట్టారని అన్నారు కార్యక్రమంలో వైసిపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ముప్పాల హేమన వర్మ,వైసీపీ సీనియర్ నాయకులు అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి,వైసీపీ సీనియర్ నాయకులు కొల్లం గంగిరెడ్డి,వైస్ ఎంపీపీ రామిరెడ్డి ద్వజారెడ్డి,సర్పంచి బుడిగి శివయ్య ఉపసర్పంచి తోట శివ సాయి,మార్కెట్ కమిటీ చైర్మన్ ముద్దులూరు సుబ్బరామరాజు,మైనార్టీ నాయకులు అబ్దుల్ ముజీబ్,సిడి నాగేంద్ర,రమేష్,వైసిపి ట్రేడ్ యూనియన్ నాయకులు కొప్పుల శంకరయ్య,ఎంపిటిసి నఉఖాకా మహేశ్వర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ స్వార్ధం కోసం వరద దిగజారుడు రాజకీయాలు

### మున్సిపల్ వైస్‌చైర్మెన్ పాతకోట బంగారు మునిరెడ్డి

ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

కేవతం తన రాజకీయ స్వార్థం కోసం మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరద రాజుల రెడ్డి దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని మున్సిపల్ వైస్ చైర్మెన్ పాత కోట బంగారు మునిరెడ్డి మండిపడ్డారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయ చైర్‌పర్సన్ ఛాంబర్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి 40కోట్ల విలువ గల దేవస్థానం భూములను ఆక్రమించారని తెలు పుతూ వరద ఫ్లెక్సీలు వేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. 40కోట్ల దేవాలయ భూములు ఆక్రమించారని ఫ్లెక్సీ వేయడంలో గతంలో చేసిన విమర్శలు విరమించుకున్నట్టా లేక తాము ఆక్రమణలు చేయలేదని చెప్పకనే చెప్పినందుకు సంతోషకరం అన్నారు. గతంలో తన ప్రత్యర్థి రాజకీయ నాయకులు స్వర్గీయ డాక్టర్ ఎంవీ రమణారెడ్డి, మల్లెల లింగారెడ్డి, రమేష్ నాయుడులపై ఎన్నో ఆరో పణలు చేసి తన వ్యక్తిగత రాజకీయాల ప్రయోజనాల కోసం వారి మద్దతు కోరిన ఘన చరిత్ర వరదరాజుల రెడ్డిదే అన్నారు. ఆక్రమించారన్న దేవాలయ భూములు గతంలో వరద అల్లుడు రామచంద్రారెడ్డి ప్లాట్లు వేసి విక్రయించే ప్రయత్నం చేయ లేదా అని ప్రశ్నించారు. ఎమ్మెల్యే రాచమల్లు కుటుంబం చరిత్రలో ఎక్కడ భూ ములు అక్రమించిన పరిస్థితి లేదన్నారు. నిజమని నిరూపిస్తే ఆ స్థలాలను వదులు కోవడానికి సిద్ధమన్నారు. ఇప్పటికైన వరద స్వార్ధ రాజకీయాలను విడనాడాలని సూచించారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



కడప ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరంలాంటిదని, పేద ప్రజల ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం కొండంత భరోసానిస్తోందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్. బి. అంజాద్ బాషా అన్నారు. శుక్రవారం స్థానిక ఉపముఖ్యమంత్రి, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎస్.బి. అంజాద్ భాష నివాసం లో సీఎం రిలీఫ్ ఫండ్ క్రింద మంజూరైన రూ.14.37 లక్షల చెక్కులు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి అంజాద్ బాష మాట్లాడుతూ.... ఆరోగ్య శ్రీ పథకంలో ప్రస్తుతం రూ.5 లక్షల నుండి రూ.25 లక్షలకు పెంపు చేయడం అద్భుతమని, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ని ఆశీర్వదించాలని అన్నారు. పేదల ఆరోగ్య సమస్యలను పరిష్కరించడానికి రాష్ట్రం ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజలవెన్నంటి ఉంటుందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతి పేద వాడిని ఆదుకోవడానికి ఆరోగ్యశ్రీ పథకం వర్తించని జబ్బులకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద పేదప్రజలకు ఆర్థిక సహాయం అందించి నందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. కడప నగరంలో ఈ నాలుగేళ్లలో రూ 8 కోట్లకు పైగా ముఖ్యమంత్రి సహాయం కింద ఇంత పెద్ద మొత్తంలో పేద ప్రజలకు సహాయం అందించడం గొప్ప విషయం అన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 8 మందికి పైగా సీఎం రిలీఫ్ ఫండ్ కింద లివర్ ట్రాన్స్ ప్లాంట్ చికిత్సకు దాదాపు ఒక్కరికి 30 లక్షలు పైగా సాయం అందించడం జరిగిందన్నారు. దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ ని గత పాలకుల నిర్లక్ష్యం చేసారని ఆయన తనయుడు జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన నాటి నుంచి ఆరోగ్యశ్రీకి పెద్దపీట వేస్తూ 1000 రూ దాటిన ప్రతి ఒక్కరికీ,అలాగే దాదాపుగా 3400 పైగా సేవలను, ఆరోగ్యశ్రీ పథకం కిందకి చేర్చారన్నారు. రాష్ట్రంలో ఐదు లక్షల లోపు వార్షిక ఆదాయం ఉన్న పేద, మధ్యతరగతి ప్రజలకు దాదాపు 80% మందికి పైగా ఆరోగ్యశ్రీ ద్వారా మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని అన్నారు.రాష్ట్ర ప్రజల సంక్షేమం గురించి ఆలోచించే ఇలాంటి ముఖ్యమంత్రి కలకాలం ఉండాలని ప్రజలు ఆశీస్సులు అందించాలని ఆకాంక్షించారు . తొలుత కడప నగరానికి చెందిన షేక్ సబీన, వేముల రాజశేఖర్, కొత్త మదుబాబు యాదవ్, డి. లక్ష్మీ నరసమ్మ, పి. వెంకట లక్షుమ్మ, కొత్త భువనేశ్వరి లకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్ బి అంజాద్ భాష చేతుల మీదుగా రూ. 14.37 లక్షల చెక్కులను పంపిణీ చేశారు. ఇందుకు లబ్ధి పొందిన లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి కలకాలం ఆయనే ముఖ్యమంత్రిగా ఉండాలని, అలాగే ఉపముఖ్యమంత్రి ఎస్ బి అంజాద్ భాష కూడా భవిష్యత్తులో ఉపముఖ్యమంత్రిగా పదవులను పొంది పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు సేవలందించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్స్ షేక్ మహమ్మద్ షఫీ, జహీర్, త్యాగరాజు, నాయకులు రాజశేఖర్ రెడ్డి, ఇతర నాయకులు, లబ్దిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాజధాని ఫైల్స్ సినిమాతో జగన్ వెన్నులో వణుకు

## – తెదేపా కడప అసెంబ్లీ ఇన్‌ఛార్జి మాధవిరెడ్డి

కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

రాజధాని ఫైల్స్ సినిమా ప్రదర్శనకు హైకోర్టు అనుమతివ్వడం జగన్ ప్రభుత్వా నికి చెంప పెట్టులాంటిదని దీంతో జగన్ వెన్నులో వణుకు పుడుతోందని తెదేపా కడప అసెంబ్లీ ఇన్‌ఛార్జి మాధవిరెడ్డి అన్నారు. శుక్రవారం ఆమె మాట్లా డుతూ రైతులపై తీసిన సినిమాను అడ్డుకునే దీన స్థితికి జగన్ ప్రభుత్వం దిగజారి పోయిందని విమర్శించారు. 34వేల మంది రైతుల త్యాగాలకు వాస్తవ రూపం ఈ సినిమా అన్నారు. 3 ప్రాంతాల పేరుతో రాష్ట్రాన్ని విడగొట్టి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్న జగన్‌కు ప్రజలు త్వరలో బుద్ధి చెప్పడం ఖాయ మ న్నారు. రాజధానిలేని రాష్ట్రంగాఏపీనినిలబెట్టిన ఘనతజగనకే దక్కిందన్నారు.

# మా తండ్రిని చంపిన వారిని కఠినంగా శిక్షించాలి

## – బాధితుల ఆవేదన

కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

మా తండ్రిని మానసికంగా వేధించి మనస్థాపానికి గురి చేసి అనవసరమైన ఒత్తిడిని తెచ్చి పాలెం యోగేంద్రరావు మరణానికి కారకులైన పాలెం గౌతం, చంద్రకాంత్, ఆయన భార్య క్రిష్ణప్రియ, సుదర్శన్‌రెడ్డి, నజీర్, గడ్డం శ్రీనివాసులను కఠినంగా శిక్షించి మాకు న్యాయం చేయాలని పాలెం శ్రీకాంత్ కోరారు. కడప నగరం రైల్వేస్టేషన్ రోడ్డులోని కలెక్టర్ బంగ్లా ఎదురుగా ఉన్న శ్రీరామ్ నగర్‌లోని తన నివాసంలో పాలెం శ్రీకాంత్ విలేకరులతో మాట్లాడుతూ తన తండ్రి యోగేంద్రరావు ఈనెల 15వ తేదీ మనస్తాపం మానసిక రోదనతో మరణించాడని తెలిపారు. బాగా ఆరోగ్యంగా ఉన్న మా తండ్రిని అనవసరంగా ఒత్తిడికి గురి చేసి చిత్రహింసలు పెట్టి మరణానికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. మా తండ్రి మరణానికి పాలెం గౌతం, చంద్రకాంత్, మరికొందరు ఉన్నారని తెలిపారు. వారు మరికొందరు గూండాలతో వచ్చి తమ ఇంట్లోని సామగ్రిని ధ్వంసం చేసి వస్తువులు ట్రాక్టర్లో వేసుకొని వెళ్లారన్నారు. మరలా ఉదయం వచ్చి ఇల్లు ఖాళీ చేయాలని బెదిరించారన్నారు. ఈ విషయాలన్నీ మా తండ్రి నాకు ఫోన్ చేసి చెప్పాడని ఆ ఇల్లు తమదే అని కోర్టులో కేసు ఉందని మనకే న్యాయం జరుగుతుందని తెలిపారని పేర్కొన్నారు. ఈనెల 13న వన్‌టౌన్ పీఎస్‌కు ఫోన్ చేసి మీ మీద కేసులు ఉన్నాయి పెద్దవాళ్లతో ఎందుకు పెట్టుకుంటారు ఇల్లు ఖాళీ చేసి వెళ్లిపోండి అని పోలీసులు బెదిరించినట్లు తెలిపారు. నిందితులపై చర్యలు తీసుకోవాలని అలాగే వన్‌టౌన్ సీఐ, డీఎస్పీలపై పోలీసు శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీని కోరారు.

# బాబు ష్యూరిటి భవిశ్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం

ఖాజీపేట, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త



బాబు ష్యూరిటి భవిశ్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఖాజీపేట మండలంలోని ఆంజనేయ కొట్టాలు గ్రామంలో మైదుకూరు టిడిపి ఇంచార్జ్ పుట్టా సుధాకర్ యాదవ్ పాల్గొన్నారు. ఇంటింటికి తిరుగుతూ తెలుగుదేశం పార్టీ విడుదల చేసిన మిని మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ గ్యారెం టీలను కరపత్రాలు ద్వారా పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు లక్ష్మిరెడ్డి, ఐ టిడిపి మండల అధ్యక్షుడు పాపన మల్లికార్జునరెడ్డి, పాపిరెడ్డి, వెంకారెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, ఎంపీటీసీ భాస్కర్‌రెడ్డి, జెండాల మాబాష, వీరయ్య, జలీల్, గోవిందు, సుబ్బయ్య, వెంకటేష్, రాముయాదవ్,గంగాధర్, జనసేన నాయకులు పాల్గొన్నారు.

# ఎస్సీ రైతులకు ఉచితంగా ఎరువులు పంపిణీ

ఓబులవారిపల్లె, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:



అఖిల భారత సమన్వయ ఫల పరిశోధన పథకం ద్వారా పశోధనా స్థానం డా.వైఎస్ఆర్ ఉద్యాన విద్యాలయం తిరుపతి వారి ఆధ్వర్యంలో ఎస్సీ సబ్ ప్లాన్ కింద 16వ తేదీ ఓబులవారిపల్లె మండలం చెరువుపల్లి గ్రామంలో ఎస్సీ రైతులకు అరటి, బొప్పాయి సంబంధించి ఎరువులు, యూరియా, సూపర్ మరియు పటాస్ బస్తాలు ఒక్కొక్క రైతుకు ఐదు చొప్పున అందించడం జరిగిందని చీనీ, నిమ్మ పరిశోధన శాస్త్రవేత్తలు డా.ఎం.ముకుందా లక్ష్మీ, డా.శ్రీనివాసులురెడ్డిలు తెలిపారు. ఈ అవకాశాన్ని ఎస్సీ రైతులు ఎవరైనా ఉద్యాన పంటలు పండించే వారు భూ రికార్డులు, వన్‌బీ, క్యాస్ట్, ఇన్‌కం సర్టిఫికెట్లు తప్పనిసరిగా తీసుకొని తిరుపతి విశ్వవిద్యాలయం అన్నతోటన పరిశోధనా కేంద్రానికి వస్తే ప్రతి రైతుకు ఎస్సీ సబ్ ప్లాన్ కింద మంజూరు చేస్తామని శాస్త్రవేత్తలు తెలిపారు.

# తప్పుల ఓటర్ల జాబితాపై అధికారులు చర్యలు తీసుకోవాలి

చిట్వేలి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త



ప్రతిష్టాత్మకంగా రూపొందించాల్సిన ఓటరు జాబితాను ప్రభుత్వం అండతో నాయకులు అధికారులపై ఒత్తిడి తెచ్చి లోపభూయిష్టంగా రూపొందించారని మండల తెదేపా నేత చెంగల్‌రెడ్డి ఆరోపించారు. శుక్రవారం కేఎస్ అగ్రహారంలో స్థానికులతో కలిసి ఓటరు జాబితాలో తప్పులపై పరిశీలన చేశారు. ఈ గ్రామంలోని వారికి చిట్వేలి, నందలూరు మండలం లేబాక గ్రామాల్లో రెండు చోట్ల ఓట్లు ఉన్నాయని వీటిపై పత్రికల్లో వార్తలు వచ్చినా మండల యంత్రాంగం ఇప్పటి వరకు తొలగించాలేదన్నారు. ఆధారాలు చూపినా అధికారులు పట్టించుకోక పోవ దంతో త్వరలో జిల్లా కలెక్టరును కలవనున్నామని తెలిపారు. వివాహై గ్రామాల్లో నుంచి వెళ్లిపోయిన వారు, వలస వెళ్లిన వారి ఓట్లను వెంటనే తొలగించా లన్నారు. మండల వ్యాప్తంగా ఓటరు జాబితా పరిశీలన జరుగుతుందని పేర్కొ న్నారు. అక్రమాలకు పాల్పడిన వారిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

# మహిళ మెడలో చైను లాక్కెళ్లిన దొంగ

కమలాపురం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

పట్టణంలోని క్రాస్ రోడ్డు వద్ద గల పెద్దచెప్పలి రోడ్డులో నివాసం ఉంటున్న మీగడ గంగమ్మ శుక్ర వారం తన ఇంటి ముందు మంచం పై కూర్చొని ఉండగా 25 సంవ త్సరాల వయసు గల గుర్తు తెలి యని యువకుడు ఆమె మెడలో గొలుసు లాక్కెళ్లి పరారైనట్లు ఎస్సై హృషికేశ్వర్‌రెడ్డి తెలిపారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. బంగారు గొలుసు సుమారు 3 తులాలు ఉంటుందని పేర్కొన్నారు.

# తుంగా రమణయ్య జన్మదిన వేడుకలు

## – ఆత్మీయ సమావేశానికి హాజరైన ప్రముఖులు

కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త



కడప నగరం చిట్స్ రంగంలో పేరు ప్రఖ్యాతలు, ప్రతిష్టలు సాధించిన విశ్వ ప్రగతి చిట్స్ ఎండీ తుంగా రమణయ్య జన్మదిన సందర్భంగా శుక్రవారం స్థానిక వైఎస్ఆర్ ఆడిటోరియంలో జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఇటీవల టీడీపీలో చేరిన కన్నా లక్ష్మినారాయణ, వ్యాపారవేత్త శ్రీనివాస ఇంజినీరింగ్ కాలేజీ అధినేత టింబర్ డిపో శ్రీనివాసులు, టీడీపీ నాయకులు హరి ప్రసాద్ రమణయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జనసేన పార్టీలో రమణయ్య చేరిన సందర్భంగా జనసేన నాయకులు ఆయనను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# జగనన్న పాలనలో సంక్షేమ పథకాలు

## – ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

జమ్మలమడుగు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త



జగనన్న పాలనలో సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరాయని జమ్మల మడుగు ఎమ్మెల్యే డా.మూలే సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం జమ్మలమడుగు రూరల్ పరిధిలోని బొమ్మేపల్లి పంచాయతీ, భీమారాయుని కొట్టాల గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఎమ్మెల్యే ప్రతి గడపకు వెళ్లి వారిని పలకరిస్తూ సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి సంక్షేమ పథకాలు ఎంత మేరకు అందాయో వివరించారు. వచ్చే ఎన్నికల్లో తిరిగి వైసీపీని గెలిపించి ముఖ్యమంత్రిగా మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డిని చేస్తే మరింత సంక్షేమం, అభివృద్ధి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు దేశిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, దేశిరెడ్డి గురివిరెడ్డి, దేశిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, రాజారెడ్డి, గురుప్రసాద్‌రెడ్డి, లక్ష్మిరెడ్డి, చిన్నపోలి రెడ్డి, ముద్రా సర్పంచ్ రామ నాథ్, వైసీపీ యువ నాయకులు చౌడప్ప, అమర్‌నాథ్‌రెడ్డి, అంకయ్య, సత్యనారాయణరెడ్డి, కన్వీనర్ శీను, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మండలంలో బాబూ ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ

జమ్మలమడుగు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త



మైలవరం మండలం రామచంద్రాయపల్లె, మద్దిరెడ్డిపల్లె గ్రామాల్లో శుక్రవారం బాబూ ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. జమ్మలమడుగు తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి భూపేష్ సుబ్బరామిరెడ్డి గారి తల్లి సరస్వతమ్మ, ఆయన భార్య జ్యోతమ్మలు మాట్లాడుతూ మహానాడులో సూపర్ సిక్స్ పేరుతో మినీ మేనిఫెస్టో విడుదల చేశారన్నారు. మహిళల కోసం మంచి పథకాలు పొందుపరిచారని పేర్కొన్నారు. ఆడబిడ్డ నిధి కింద 18ఏళ్ల పైబడిన మహిళలకు నెలకు రూ.1500 అందజేయడం జరుగుతుందని సూచించారు. తల్లికి వందనం పథకం కింద పిల్లలకు స్కూలుకు పంపే ప్రతి తల్లికి ఒక్కొబిడ్డకు రూ.15వేలు చొప్పున ఎంత మంది ఉన్నా అందరికీ వర్తిస్తుందన్నారు. ఉచిత బస్సు ప్రయాణం, ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు, ఇంటింటికి సురక్షిత మంచినీరు ఇలా అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో తెదేపాను గెలిపించుకోవాలని కోరారు. కార్యక్రమంలో పాపిరెడ్డి, సూర్య పెద్దిరాజు, కొండయ్య, దస్తగిరమ్మ, సరస్వతి, నారాయణమ్మ, సుగుణ, అంకాల్, వెంకటకృష్ణ, నాగా ర్జున, గంగరాజు, బాలి, దాసి, సుబ్బయ్య, ఓబులేసు, అశోక్, రాజేష్, బాబు, సుబ్బరాయుడు, లక్ష్మీనారాయణ, నాగార్జున, ఆచారి, వెంకటన్న, శ్రీను, ప్రతాప్ రెడ్డి, రామచంద్రారెడ్డి, గంగాధర్‌రెడ్డి, పవన్‌కుమార్‌రెడ్డి, వెంకట ప్రసాద్, నరసయ్య, మునిరత్నం, బాలరాజు, సుబ్బన్న, గురువయ్య, నాగేష్, రాజా, ఎర్రన్న, సూర్యనారాయణ, శ్రీనివాసులురెడ్డి, మహేష్, పుల్లయ్య, బాల సుబ్బరాయుడు, జాషువా, మోహన్, రమేష్, గోపాల్, రవి, ఓబులేసు, తెదేపా నాయకులు, కార్యకర్తలు, దేవగుడి కుటుంబ అభిమానులు పాల్గొన్నారు.

# ఏపీఎండీసీలో సమ్మె విజయవంతం

ఓబులవారిపల్లె, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త



రైల్వేకోడూరు నియోజకవర్గంలోని ఓబులవారిపల్లె మండలం మంగంపేట ఏపీఎండీసీ సంస్థలో పని చేస్తున్న సీఐటీయూ, జేఏసీ ఎంప్లాయిస్ యూనియన్ కొన్ని యూనియన్లు మారతం దేశవ్యాప్త సమ్మెకు మద్దతు పలుకుతూ ఉదయం 6 గంటల నుంచి 11 గంటల వరకు పనులు స్తంభింపజేశాయి. ఎక్కడ ఒక ట్రిప్పు ముగ్గురాయి డిస్ప్యాచ్ జరగకుండా అడ్డుకోవడం జరిగింది. దాదాపు 300 లారీలు 40 మిషన్లు పనులు జరగకుండా నిలిచిపోయాయి. 11 గంటల నుం చి గనిలోని ఉత్పత్తి పనులను త్రివేణి కంపెనీ వారు ఓబీ పనులను చేపట్టినట్లు తెలిసింది. ఏది ఏమైనా ఈ ప్రధాన యూనియన్లు మాత్రం సమ్మెకు మద్దతిస్తూ ఎక్కడ ముగ్గురాయి తరలకుండా అడ్డుకున్నామని నాయకులు సిహెచ్ చంద్రశేఖర్, రేకులకుంట వెంకటేష్, భాస్కర్‌లు తెలిపారు.

సమ్మెకు కొన్ని యూనియన్లు పునరావాస గ్రామ ఉద్యోగులు, వైఎస్ఆర్ యూనియన్‌లు పలు యూనియన్‌లు సమ్మెకు మద్దతు ఇవ్వకుండా యథావిధిగా వారి పనులు చేసుకునేలా ఏపీఎండీసీ కార్యాలయంలో కొంత మంది ఉద్యోగులు పనులు నిర్వహించారు. ఏపీఎండీసీ సంస్థ మాకు సమాన పనికి సమాన వేతనం ఇస్తున్నారని మాకు అన్ని డిమాండ్లు ఎండీ గారి సహకారంతో అందుతున్నందున మంగంపేట గ్రామాల ఉద్యోగులు సమ్మెకు మద్దతు ఇవ్వకుండా యథావిధిగా విధులు చేపట్టామని సుబ్రమణ్యం, శ్రీనివాసులుతెలిపారు.

# ప్రజల ఆరోగ్యమే ముఖ్యమంత్రి ఆశయం

## ఎంపి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే కొరముట్ల

రైల్వేకోడూరురూరల్ ఫిబ్రవరి 16, ప్రభాతవార్త



రాష్ట్రంలోని నిరుపేదల ఆరోగ్యం కోసం ముఖ్యమ ంత్రి అత్యంత విలువైన వైద్యం అందించే విధంగా అన్ని ప్రాంతాల్లో నూతనంగా కోట్లాది రూపా యలు వెచ్చించి ప్రభుత్వ ఆసుపత్రులను నిర్మిస్తున్నారని, అందరి ఆరోగ్యమే బాధ్యగా సీఎం పని చేస్తున్నారని అన్నారు. శుక్రవారం రైల్వేకోలూరు పట్టణం లోని ప్రభుత్వ ఆసుపత్రి పక్కనే దాదాపు రూ. కోట్లతో అత్యంత ఆధునీకరమైన ఆసుపత్రిని నిర్మించిన సంగతి తెలిసింది. విలువైన పరికరాలతో ఈ ఆసుపత్రిని నిర్మించడంతో పాటు పలు రకాల వైద్య సేవలు కూడా అందుబాటులోకి తెచ్చినట్లు చెప్పారు. రైల్వేకోడూరు ప్రాంతంలో ప్రయివేటు ఆసుపత్రులకు ధీటుగా ప్రభుత్వాసుపత్రిని నిర్మించినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి ప్రతి నియోజకరవర్గంలో అత్యాధునిక ఆసుపత్రులు నిర్మించిన సంగతి తెలిసిందేనన్నారు. కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి, వైస్ ఎంపిపి ధ్వజారెడ్డి, ఉప సర్పంచ్ తోట శివసాయి, వైసిపి ముఖ్య నాయకులు అన్వర్‌భాష, ముజీబ్, కోడూరు మస్తాన్, నాబార్డు అధికారులు, వైద్యు లు డాక్టర్ బ్రహ్మకుమారి, డాక్టర్ రమేష్ ఎన్‌జిఓ అధ్యక్షులు ఓబులేస్ వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీశైలం కుంభాభిషేకానికి ప్రజలు తరలి రావాలి

## ధర్మకర్తల మండలి సభ్యులు రామ్మోహన్‌నాయుడు

రాజంపేట అర్బన్ ఫిబ్రవరి 16, ప్రభాతవార్త



జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైలంలో శుక్రవారం ప్రారంభమైన కుంబాభిషేకం పెద్దఎత్తున జరుగుతుందని భక్తులు తరలి వచ్చి దేవ దేవుని కృపాకటాక్షాలు పొందాలని శ్రీశైలం దేవస్థానం ట్రస్టు బోర్డు డైరెక్టర్ బొల్లినేని రామ్మోహన్ నాయుడు కోరారు. మహాకుంభాభిషేకంలో భాగంగా శుక్రవారం కలశాలతో పాలక మండలి సభ్యులు జలాన్ని శివునికి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ దక్షిణ భారతదేశంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీశైలంలో హైకోర్టు ఆదేశాల మేరకు పెద్దఎత్తున మహాకుంభాభిషేకం నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో లక్షలాదిగా భక్తులు తరలి వస్తారనే నమ్మకంతో అన్ని ఏర్పాట్లు చేశారని తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ట్రస్టు బోర్డు ఛైర్మన్‌తో పాటు స్థానిక శాసనసభఎమ్మెల్యేలు, పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.

# రాజంపేటలో బంద్ ప్రశాంతం

రాజంపేట అర్బన్ ఫిబ్రవరి 16, ప్రభాతవార్త



దేశవ్యాప్త పిలుపులో భాగంగా రాజంపేటలో సంయుక్త కిసాన్ మోర్చా కార్మిక సంఘాల ఐక్యవేదిక పిలుపు మేరకు శుక్రవారం ప్రజాసంఘాలు రాజం పేట బైపాస్ రోడ్డులోని జాతీయ రహదారిలో ఆందోళన చేపట్టారు. కొదిసేపు బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. నాయకలు స్వామినాథన్ కమిటీ సిఫారసు మేరకు మద్దతు ధర ప్రకటించాలనీ, రైతులకు రణమాఫీ చేయాలనీ, కేరళ తరహాలో రుణ ఉపసంహరణ చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీకి బడ్జెట్‌లో రూ. 2లక్షల కోట్లు కేటాయించి గ్రామీణ ప్రాంత రైతలకు ప్రయోజనకరమైన పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎఐటియసి జిల్లా ఉపాధ్యక్షులు ఎం.ఎస్. రాయుడు, జిల్లా సహాయ కార్యదర్శి మహేష్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రవికుమార్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గాలి చంద్ర, పట్టణ కార్యదర్శి సికిందర్, ఏరియా కార్యదర్శి శివవరామకృష్ణ దేవర పాల్గొన్నారు.

# శ్రీసాయి హాస్పిటల్ ప్రారంభించిన మేడా, ఆకేపాటి

రాజంపేట అర్బన్ ఫిబ్రవరి 16, ప్రభాతవార్త



రాజంపేట పట్టణం ఉస్మాన్ నగర్ బైపాస్‌రోడ్డులో నూతనంగా నిర్మించిన శ్రీసాయి హాస్పిటల్‌ను ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి, జడ్‌పి ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి డాక్టర్ జగన్‌మోహన్, అనురాధతో కలిసి ప్రారం భించారు. ఆసుపత్రిలో వివిధ విభాగాలను మున్సిపల్ ఛైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డి ప్రారంభించారు. ఆసుపత్రిలో అన్ని సౌకర్యాలు ఉన్నాయనీ, ప్రజలకు మంచి సేవలు అందించాలని ఎమ్మెల్యే, జడ్‌పి ఛైర్మన్ ఆసుపత్రిని యాజమాన్యాన్ని కోరారు.

# రాష్ట్రపతి అభినందనలు అందుకున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థి

రాజంపేట అర్బన్ ఫిబ్రవరి 16, ప్రభాతవార్త



పిఎం యువ రచయిత ల విభాగంలో రాజంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బిఏ మూడవ సంవత్సరం చదువుతున్న విద్యార్థి పి.వి.యస్. తేజ ఎంపికయ్యారు. కేంద్ర ప్రభుత్వం యువ రచయిత లను ప్రోత్సహించేందుకు ఈ కార్య క్రమాన్ని చేపట్టింది. ఢిల్లీలోని నేషనల్ బుక్ ట్రస్టు ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా పిఎం యువ 2.0ను రచయితల టీమ్‌కు తేజ ఎంపికయ్యారు. రాష్ట్రపతి భవన్ లో తేజకు అభినందనలు వెల్లువెత్తాయి. చిన్న వయసులోనే మంచి పేరు తెచ్చు కోవడం పట్ల ట్రస్టు పెద్దలు తేజను అభినందించారు. కళాశాలలో శుక్రవారం ఏర్పాటు ఏసిన అభినందన సభలో డాక్టర్ పురుషోత్తం తేజను అభినందించారు. ు. కేంద్ర ప్రభుత్వం రచయితగా పేరొందిన ప్రతి విద్యార్థికి రూ.50వేలు పారి తోషికం అందిస్తుందని ప్రినిసపల్ పేర్కొన్నారు. గతంలో తేజ రచయించిన పలు రచనలు జాతీయ సెమినర్లు, అంతర్జాతయ జర్నల్‌లోనూ ప్రచరితమయ్యాయని, ఎన్‌సిసి అధికారి మేజర్ విజయభాస్కర్ పేర్కొన్నారు. దేశ ప్రథమ పౌరురాలిచే తేజ ప్రశంసలు అందుకోవడం ఆనందంగా ఉందని అధ్యాపకులు, సిబ్బంది ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.

# మండల, గ్రామ నాయకులకు కౌన్సిలింగ్ : సీఐ దస్తగిరి

ముద్దనూరు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త



రానున్న సార్వత్రిక ఎన్నికలు దృష్టిలో ఉంచుకొని జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ ఆదేశాల మేరకు సీఐ దస్తరిగి శుక్రవారం ముద్ద నూరు అప్డేట్ పోలీస్ స్టేషన్‌లో ముద్దనూరు మండలంలోని టిడిపి వైసిపి పార్టీ నాయకులకు విడివిడిగా మీటింగ్ నిర్వహించి తగు సూచనలు ఇచ్చారు. అనంతరం సీఐ మాట్లా డుతూ రానున్న సార్వత్రిక ఎన్నికలు ఎటువంటి గొడవలు లేకుండా ప్రశాంతంగా నిర్వ హించుకోవాలని తెలిపారు. ఎలాంటి గొడవలకు, ముఠా కక్షలకు, ప్యాక్షన్‌ను ప్రోత్సహించిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇరు పార్టీల వారు గ్రామ సచివాలయ పంచాయతీ సెక్రటరీ అనుమతితో ఫ్లెక్సీలను ఏర్పాటు చేసుకొని కార్యక్రమం అనంతరం ఫ్లెక్సీలను తొలగించాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీలు, మండలంలోని వివిధ గ్రామాల ఇరు పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# అమరావతి రైతుల త్యాగాలకు వాస్తవ రూపమే రాజధాని ఫైల్స్

## టిడిపి జిల్లా అధ్యక్షులు జగన్‌మోహన్‌రాజు

రాజంపేట అర్బన్ ఫిబ్రవరి 16, ప్రభాతవార్త



రాజధాని అమరావతి రైతుల సామాజిక ఇతివృత్తంతో తీసిన రాజ ధాని ఫైల్స్ చిత్రాన్ని వైసిపి పెద్దలు అడ్డుకోవడం దుర్మార్గమని టిడిపి చమర్తి జగన్ మోహన్ రాజు అన్నారు. శుర్రవారం ఆయన తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులు నూతన రాజధాని ఏర్పాటుకు 36 ఎకరాలు ప్రభుత్వానికి ఇచ్చిన విషయాలే సినిమాలో చూపించారన్నారు. ఈ సినిమాను అడ్డుకోవడం ఏమిటని ప్రశ్నించారు. సినిమా ప్రదర్శ అమరావతిలోనే కాకుండా రాష్ట్ర ప్రజలు అధికార పక్షంపట్ల వ్యతిరేకత వ్యక్తం చేస్తారన్న భయంతోనే సినిమాను అడ్డుకుంటున్నారని చెప్పారు. ఈ సినిమాను అడ్డుకునేందుకు స్వయంగా ప్రభుత్వ పెద్దలే రంగంలోని దిగడం శోచనీయ మన్నారు. ప్రజల కష్టాలు, కన్నీళ్లు ఇతివృత్తంగా సినిమాలు వస్తాయనీ వాటిని అడ్డుకోవడం చూస్తే అధికారి వైసిపి ప్రభుత్వం రైతులను ఏస్థాయిలో ఇబ్బంది పెట్టిందో ప్రజలు గ్రహిస్తారనే ఉద్దేశంతోనే వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో అమరావతికి భూములు ఇచ్చిన వేలాది మంది రైతుల ఉసురు తగులకమానదని చెప్పారు. రైతుల కన్నీళ్లతో జగన్ సర్కార్ గద్దె దిగక తప్పదని హెచ్చరించారు. సమావేశంలో పార్టీ నేతలు సుబ్రహ్మణ్య నాయుడు, సతీష్ కుమార్ రాజు, కోటయ్యానాయుడు, సురేష్, తట శివశంకర్, నాగేంద్ర తులసి, మండల గ్రామీణ అధ్యక్షులు సుబ్బనర్సయ్య నాయుడు పాల్గొన్నారు.

# ఆదరిస్తే సేవకునిగా పని చేస్తా

## వైసిపి అభ్యర్థి అమర్‌నాథ్‌రెడ్డి

రాజంపేట అర్బన్ ఫిబ్రవరి 16, ప్రభాతవార్త



ప్రజలు ఆదరిస్తే నిరంతరం అందుబాటులో ఉంటూ ఒక సేవకునిగా పని చేస్తానని ఎమ్మెల్యే అభ్యర్థి అమర్‌నాథ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం రాజంపేట మున్సిపాలిటీ పరిధిలో ఎన్నికల ప్రచారానికి ఆయ న శ్రీకారం చుట్టే ముందు స్థానిక రాంనగర్ సాయిబాబా ఆలయంలో పూజలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి మున్సిపల్ ఛైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డి ఆకేపాటి అనిల్ కుమార్‌రెడ్డితో కలిసి ప్రచారంలో పాల్గొన్నారు. మొదటి నుంచి నిరంతరం ప్రజల్లోనే ఉంటున్నాననీ, వారి కష్టసుఖాల్లో ముందు ఉన్నందువల్లే తన సేవలను గుర్తించిన పెద్దలు తనను అభ్యర్థిగా ప్రకటించారని చెప్పారు. ప్రజల ఆశీర్వాదం ఉంటే తప్పక గెలుస్తానని అన్నారు. ప్రజలు ముఖ్యమంత్రి అమలు చేస్తున్న సం క్షేమ పథకాలు చూసి ఓటేయాలన్నారు. కార్యక్రమంలో రాజంపేట మున్సిపల్ పరిధిలోని 29 వార్డుల కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాలొన్నారు.

# దేవస్థానం భూములు ఆక్రమించిన వారు మట్టి కొట్టుకుపోతారు

## ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి

ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు పట్టణంలోని చెన్నకేశవ దేవాలయానికి సంబధించిన ఆస్థులను ఆక్రమించారంటూ మాజీ ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి చేసిన ఆరోపణ ఖండిస్తూ భగవంతుని ఆస్థులను ఎవరు ఆక్రమించినా, ఆక్రమించారని అబద్ధాల ఆరోపణలు చేసినా కూడ మట్టి కొట్టుకుపోతారని ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి మండిపడ్డారు. శుక్రవారం మాజీ ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి ఆరోప ణలపై ఆయన ఘాటుగా స్పందించారు. మాజీ ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి మతిభ్రమించి ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. దొరసానిపల్లె గ్రామంలోని చెన్నకేశం స్వామి దేవాలయం ఆస్థులకు సంబం ధించిన స్థలంలో కంప చెట్లు దుర్గంధం ఉండటం వల్ల చుట్టుప్రక్కల ప్రాంతాల ప్రజలకు అసౌకర్యంగా ఉందని భావించి శుభ్రం చేశామని తెలిపారు. ప్రజల సౌకర్యం కోసం ప్రభుత్వ ఆస్థులలో కంపచెట్లు దుర్గంధపూరితమైన పరిస్థితులను శుభ్రం చేశామే తప్ప ఎలాంటి ఆక్రమణ చేయలేదన్నారు. గత 20 సంవత్సరాల క్రితం మాజీ ఎమ్మెల్యే వరద రాజుల రెడ్డి అల్లుడు రామచంద్రారెడ్డి, పాణ్యం సుబ్బరాయుడు కలిసి ఇదే స్థలాన్ని ప్లాట్లుగా వేసి విక్రయించే ప్రయత్నం చేశారని శరణు ఆరోపించారు. ఇదే స్థలాన్ని మాజీ ఎమ్మెల్యే వరద కుటుంబం సంరక్షించేందుకు ధర్నా చేపట్టిందంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లుందని ఎద్దేవా చేశారు. గతంలో పట్టణంలో చాలా చోట్ల ఎలాంటి చర్యలు చేపట్టామని తెలిపారు. కేవలం తనను వ్యక్తిగతంగా టార్గెట్ చేస్తూ తన వ్యక్తిత్వాన్ని బలహీన పరిచే విధంగా ఆరోప ణలను తీవ్రంగా ఖండించారు. సమావేశంలో వైసిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, పోలీస్‌కంప్లైంట్ అథారిటి మెంబర్ నాగశేశారెడ్డి పాల్గొన్నారు.

# బీసీల ఆత్మగౌరవ బహిరంగ సభను జయప్రదం చేయండి

## బీసీ ప్రజాచైతన్య సమాఖ్య అధ్యక్షులు బొర్రా రామాంజనేయులు పిలుపు

ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు నియోజికవర్గంలో బీసీలకు రాజ్యాధికారం కల్పిస్తూ ఎమ్మెల్యే అభ్యర్థిత్వాన్ని ఖరారు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 18వ తేదిన ఆదివారం నిర్వహిస్తున్న బీసీల ఆత్మగౌరవ బహిరంగ సభకు రాయలసీమ, కడప జిల్లాలోని బీసీలంతా సంఘటితమై జయప్రదం చేయాలని బీసీ ప్రజాచైతన్య సమాఖ్య అధ్యక్షులు బొర్రా రామాంజనేయులు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక బీసీ ప్రజా చైతన్య సమాఖ్య కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ బీసీలకు రాజ్యాధికారం కోసం అన్ని రాజకీయ పార్టీలను డిమాండ్ చేస్తూ ఆదివారం స్థానిక టిటిడి కార్యాలయంలో నిర్వహిస్తున్న బీసీ ఆత్మగౌరవ బహిరంగ సభకు ఉభయ రాష్ట్రాల నుండి బీసీ నేతలు హాజరౌతున్నట్లు తెలిపారు. విశిష్ట అతిధులుగా ఎమ్మెల్సీ రమేష్‌యాదవ్, మాజీ ఎమ్మెల్సీ బచ్చలపుల్లయ్య, బాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాబుల శ్రీనివాస్‌గౌడ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకర్‌రావు, రాష్ట్ర బీసీ యువజన సంక్షేమ సంఘం అధ్యక్షులు కుమ్మరి క్రాంతికుమార్ హాజరౌతున్నట్లు తెలిపారు. ఆత్మీయ అతిధులుగా రాష్ట్ర పద్మశాలీయ కార్పొరేషన్ ఛైర్మెన్ జింకా విజయలక్ష్మి, బీజేపీ నియోజికవర్గ కన్వీనర్ గొర్రె శ్రీనివాసులు, సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చల్లా రాజగోపాల్ యాదవ్, అన్నవరపు నాగమల్లేవ్వరరావు, బ్రహ్మానంద శర్మ, జిల్లా సంఘం అధ్యక్షులు సోమా లక్ష్మినరసయ్యలు హాజరౌతారన్నారు. సమావేశంలో బీసీ ప్రజాచైతన్య సమాఖ్య ప్రధాన కార్యదర్శి జింకా మార్కండేయ, కోశాధికారి మరకసంటెయ్య, కార్యదర్శి బత్తల శ్రీనివాసులు, ఆదినారాయణ, కాటా రామరాసు, రామకృష్ణ పాల్గొన్నారు.

# జనార్ధన్‌రెడ్డి అంత్యక్రియల్లో ఎమ్మెల్యే మేడా, ఆకేపాటి

రాజంపేట అర్బన్ ఫిబ్రవరి 16, ప్రభాతవార్త



ఒంటిమిట్ట వైస్ ఎంపిపి గడ్డం జనార్ధన్‌రెడ్డి మృత దేహానికి ఆయన స్వగ్రామంలో శుక్రవారం అంత్యక్రియలు నిర్వహించారు. అంత్యక్రియల్లో ఎమ్మె ల్యే మేడా మల్లికార్జునరెడ్డి, జడ్‌పి ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి. పెన్నా సిమెంట్ అధినేత పి. వేణుగోపాల్‌రెడ్డి నియోజకవర్గంలోని వైసిపి ముఖ్య నేతలు పాల్గొన్నారు. అశ్రునయనాల మధ్య జనార్ధన్‌రెడ్డికి అంతిమ వీడ్కోలు పలికారు. అనారోగ్యంతో గురువారం జనార్ధన్ మృతి చెందిన విషయం విదితమే. పార్టీ ఒక మంచి నాయకున్ని కోల్పోయిందని పలువురు పేర్కొన్నారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు.

# జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రజలకు మెరుగైన ఆరోగ్యం

– ఎంపీడీవో రామకృష్ణ

కలికిరి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్షతో గ్రామీణ ప్రాంత ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యమని కలికిరి ఎంపీడీవో రామకృష్ణ అన్నారు. శుక్రవారం పల్లఓలు పంచాయతీలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ బీబీ ఆయేషా జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు ఆర్థిక స్తోమత లేక అనారోగ్యంతో బాధపడుతున్న రోగులకు ఈ జగనన్న ఆరోగ్య సురక్ష ఓ వరమని తెలిపారు ఈ కార్యక్రమాన్ని ప్రజలకు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో సూచించారు. ఈ కార్యక్రమానికి 400 మంది రోగులు హాజరు కాగా వారికి మేడికుర్తి వైద్యాధికారి డా.చిన్నరెడ్డప్ప చికిత్సలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం వంద ఆరోగ్య హెల్త్ కార్డులు ఎంపీడీవో స్థానిక సర్పంచ్‌లు, ఈవో ఆర్డీ పరశురాం, నాయకులు ప్రజలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు జుబేర్ అహ్మద్, వైసీపీ యువ నాయకులు ఇస్తిక్ అహ్మద్, కార్యదర్శి రెడ్డి ప్రసాద్, సచివాలయ సిబ్బంది, మేడికుర్తి ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాల

(అటానమస్) మొదటి సెమిస్టర్ ఫలితాలు విడుదల

– ప్రిన్సిపల్ ఆచార్య ఎం.వెంకటేశ్వరరావు

కలికిరి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:



కలికిరి జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాల (అటానమస్) ప్రథమ సంవత్సరం, ప్రథమ సెమిస్టర్ ఫలితాలను విడుదల చేసినట్లు ప్రిన్సిపల్ ఆచార్య ఎం.వెంకటేశ్వరరావు, పరీక్ష కేంద్రం విభాగాధిపతి, వైస్ ప్రిన్సిపల్ ఆచార్య కె.త్యాగరాజన్ తెలిపారు. శుక్రవారం ఆయన చాంబర్‌లో మొదటి సంవత్సరం ఫలితాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ జేఎన్‌టీయూ తొలిసారి ఫలితాలను విడుదల చేయడం జరిగిందన్నారు. ఈ పరీక్ష ఫలితాల్లో 51.66% విద్యార్థులు ఉత్తీర్ణులైనారన్నారు. ఈ ఫలితాలను రికార్డు స్థాయిలో కేవలం 15 రోజుల్లోనే మూల్యాంకనం పూర్తి చేసి విడుదల చేశామన్నారు. తొలి సెమిస్టర్ ఫలితాలను కళాశాల వెబ్‌సైట్‌లో పొందుపరచడం జరిగిందన్నారు. వెబ్‌సైట్ ద్వారా విద్యార్థులు ఫలితాలను చూసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు ఆచార్యరంగా జనార్ధన్, ఆచార్య కృష్ణయ్య, వివిధ విభాగాధిపతులు, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# అక్కదేవతల విగ్రహ ప్రతిష్ట

కలికిరి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:



స్థానిక మండల కేంద్రంలోని పాలెం కరవపల్లి సమీపాన అక్కదేవల విగ్రహ ప్రతిష్ట నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం బండి మురళీగౌడ్ సొంత నిధులతో నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పురాతన కాలం నుంచి శివరాత్రి నెలలో అత్యంత నమ్మకంగా, అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించే అక్కదేవతల విగ్రహాలు లేనందున భక్తి చాటాలని సదుద్దేశంతో మరియు ప్రజా సేవలో ఎంతో కొంత భక్తిని చాటాలని అత్యంత మహాభాగ్యమని తలంచి అక్కదేవతల విగ్రహాలు ప్రతిష్ట చేయడం జరిగిందన్నారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు ఇచ్చి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూజారి బీరంగి తిమ్మయ్య, అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# కోటకొండలో మైనర్ బాలిక అనుమానాస్పద మృతి

– కొట్టి చంపి చెరువులో పడేశారని తల్లిదండ్రుల ఆరోపణ

తంబళ్లపల్లె, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:



ఓ మైనర్ బాలిక అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన విషాదకరమైన సంఘటన మండలంలోని కోటకొండలో వెలుగు చూసింది. పోలీసులు, బాలిక కుటుంబ సభ్యుల వివరాల మేరకు మండలంలోని కోటకొండకు చెందిన అంజనప్ప, రెడ్డమ్మలది నిరుపేద కుటుంబం. వీరికి కుమారుడు చందు, కుమార్తెలు కీర్తి, స్వాతిలు ఉన్నారు. అంజనప్ప జీవనోపాధి కోసం ఊరూరు తిరిగి గాజులు, పసలు అమ్ముకొని జీవనం సాగించేవారు. ఈ కోవలో గురువారం తెల్లవారుజామున రెడ్డెమ్మ నిద్ర లేచి తన కుమార్తె స్వాతి(15) కనపడకపోవడంతో చుట్టుపక్కల ఇళ్లతో పాటు బంధువుల ఇళ్ల పరిసరాల్లో వెతికినా జాడ కానరాలేదు. దీంతో తంబళ్లపల్లె పోలీసులకు పిర్యాదు చేయడంతో హెడ్ కానిస్టేబుల్ శంకర్ బాలిక సెల్‌ఫోన్ ట్రేస్ చేసి బాలిక కోరుకొండ చెరువు సమీపంలో ఉన్నట్లు గుర్తించారు. వెంటనే పోలీసులు, కుటుంబ సభ్యులు కోటకొండ చెరువు వద్దకు చేరుకొని బాలిక సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకొని గాలించగా చెరువు సమీపంలో స్వామి చెప్పులు కనపడ్డాయి. కొంత దూరం వెళ్లి పరిశీలించగా కోటకొండ చెరువులో స్వాతి మృతదేహం తెలియాడుతూ కనిపించింది. స్వామి మృతదేహం చూసి కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. పోలీసులు గ్రామస్థుల సహకారంతో బాలిక మృతదేహాన్ని వెలికి తీసి పరిశీలించగా బాలిక వీపుపై కొట్టిన గుర్తులు, బాలిక అరచేతికి పాదానికి మట్టి అంటిన గుర్తులు ఉన్నాయని మా అమ్మాయిని కొట్టి చంపారని బోరున విలపించారు. కానిస్టేబుల్ శంకర్ అనుమానాస్పద కేసు నమోదు చేసి బాలిక మృతదేహాన్ని శవ పరీక్ష నిమిత్తం మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించారు.

# వైకాపా నిరంకుశ వైఖరితో హక్కులను కాలరాస్తోంది

టిడిపి పార్లమెంటరీ నేత ఆర్‌జె.వెంకటేష్

మదనపల్లె, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :



వైకాపా ప్రభుత్వం నిరంకుశ వైఖరితో ప్రతిపక్షాలకు ఉన్న హక్కులను కాలరాస్తోందని తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్‌జె. వెంకటేష్ మండిపడ్డారు. శుక్రవారం టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాన్ భీమవరం పర్యటన సందర్భంగా అన్ని ఏర్పాటు చేసుకొన్న తరువాత హెలిక్యాప్టర్ దిగడానికి అనుమతి ఇవ్వకుండా చేయడం, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు బాపట్ల పర్యటనకు వస్తే అక్కడా హెలిక్యాప్టర్ దిగడానికి నిరాకరించారని ఆయన తీవ్రంగా ఖండించారు. రాజధాని ఫైల్ సినిమాకు తీవ్ర ఆటంకం కల్పించడం ఎంతవరకు సమంజసం అన్నారు. సెన్సార్ సర్టిఫికెట్ తీసుకొని విడుదల అయిన రాజధాని సినిమాను పోలీసులు అడ్డుపెట్టుకొని అడ్డుకోవాలని చూడడం తగదన్నారు. యాత్ర సినిమా కోసం యడాపెడా అనుమతులు ఇవ్వడం భావ్యమా అన్నారు. ఎమ్మెల్యే నవాజ్‌బాషా ఉండగా ఇన్‌చార్జ్ చేత సిఎం రిలీఫ్‌ఫండ్ పంపిణీ అధికారిక కార్యక్రమాలు చేయడం ఏంటని ప్రశ్నించారు.

# ఉత్తమ ఆర్టీసి ఉద్యోగులకు అభినందనలు

మదనపల్లె, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :



మదనపల్లె ఆర్టీసి డిపోలో ఉత్తమ, అత్యుత్తమ ప్రతిభ కనపరచిన డ్రైవర్లను డిపో మేనేజర్ ఎం.వెంకటరమణా రెడ్డి శుక్రవారం అభినందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా స్థానిక జ్ఞానోదయ స్కూల్ ప్రిన్సిపాల్ కామకోటి ప్రసాద్ రావుహాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన జనవరి 2024నెలలో ఆర్టీసి డ్రైవర్లు ఈపీకే, కెఎంపిల్‌లు సాధించిన వారికి ప్రశంసాపత్రాలను అందించారు. కెఎంపిఎల్‌సాధించిన డ్రైవర్లు ఎంఆర్.క్రిష్ణ 6.50, ఎస్‌జడ్‌బాబు, 6.04, కండక్టర్లు ఆర్‌ఎస్.రాజు, 111.2న5శాతం, ఎస్‌ఎస్‌వాసు 108.55శాతం, ఎంవి.రమణ 105.98శాతం, సూపర్‌లగ్జరీలో ఈపికే 46.42 సాధించిన డ్రైవర్ నాగరాజు, 51.12తెచ్చిన కండెక్టర్ వివి.రమణలను ఇంకా పల్లె వెలుగులో మహిళా కండెక్టర్ లీలావతిలతో పాటు ఇతరులను అభినందించారు.

# కార్మిక, కర్షక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలి

సిపిఐ, సిపిఎం, ఏఐటియుసి నాయకులు డిమాండ్

మదనపల్లె, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :




కేంద్రంలో ప్రధాని నరేంద్రమోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక, కర్షక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని సిపిఎం, సిపిఐ, ఏఐటియుసి నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం మదనపల్లెలోని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సంయుక్త కిసాన్‌మోర్చా,కార్మిక సంఘాలు తలపెట్టిన రైతాంగ, పారిశ్రామిక బంద్‌లో భాగంగా నిరసనలు చేపట్టారు. ఈ సందర్భంగా పట్టణంలో భారీ స్కూటర్‌ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు శ్రీనివాసులు, కె.మురళి, వర్రి సురేష్‌కుమార్, తిరుమలప్పలు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిననాటి నుంచి దేశంలో కార్మిక, శ్రామిక, రైతాంగ వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ కార్మిక సంఘానికి తీవ్ర అన్యాయం చేస్తొందన్నారు. రెండేళ్ళ క్రితం తీసుకువచ్చిన వ్యవసాయ నల్లచట్టాలను రద్దు చేయాలని ఏడాదిగా పోరాటాలు చేస్తున్నా ప్రయోజనం లేకుండా పోతోందన్నారు. రైతు పోరాటమే మోడీ ప్రభుత్వాన్ని గద్దె దింపుతుందని తెలిపారు. కార్మిక, కర్షక చట్టాలను వ్యతిరేకిస్తూ తలపెట్టిన బంద్ విజయవంతమైందని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో నాయకులు సుధాకర్, ప్రభాకర్, రాజశేఖర్, రాజేశ్వరీ, ముబారక్, వృద్దిరాజ్, ఇంద్రాణి తదితరులు పాల్గొన్నారు.

# తంబళ్లపల్లె ఎమ్మెల్యే సహకారంతో గణనీయమైన అభివృద్ధి

– ఎంపీపీ అనసూయ నారాయణరెడ్డి



తంబళ్లపల్లె, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె మండలం ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి సహకారంతో ఘననీయమైన అభివృద్ధి సాధించినట్లు ఎంపీపీ అనసూయ నారాయణరెడ్డి కొనియాడారు. శుక్రవారం ఎంపీపీ ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి ఎంపీడీవో ఆనంద్‌కుమార్, ఎంఈవో త్యాగరాజు, ఏవో రమణకుమార్, ఏపీవో అంజనప్ప, ఆర్‌డబ్ల్యూఎస్ అశోక్, హరినాథ్, సుజాత, సీసీ బద్రి, సిరికల్చర్, ఆర్టీసీ అధికారులు తమ శాఖలకు సంబంధించి జరిగిన అభివృద్ధి పనులను గ్రామ సభకు వివరించారు. రాబోయే రోజుల్లో చేపట్టే అభివృద్ధి పనులను సభకు వివరించి ఆమోదం పొందారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ తంబళ్లపల్లె మండలంలో జరిగిన అభివృద్ధితో పాటు జరగాల్సిన అభివృద్ధి పనులపై అధికారులు సాధించాలని సచివాలయాల పరిధిలోని పంచాయతీలలో ప్రతి గ్రామం ప్రతి గడప క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రతి సమస్యను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. మండల సమావేశంలో వైస్ ఎంపీపీలు కోటిరెడ్డి, కరీం, సర్పంచుల సంఘం అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, మల్లెకొండ చైర్మన్ కేఆర్ మల్‌రెడ్డి, కోఆప్షన్ మెంబర్ జమాల్ బాషా, సింగల్ విండో అధ్యక్షుడు భార్గవ్‌రెడ్డి, మండల వైకాపా అధ్యక్షుడు రేపన చౌడేశ్వర, ప్రత్యేక ఆహ్వానితుడు చిన్నిరెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

# నిమ్మనపల్లె తహాశీల్దార్‌గా బాలాజిరాజు

నిమ్మనపల్లె, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:



అన్నమయ్య జిల్లా నిమ్మనపల్లె తహాశీల్దార్ బాలాజిరాజు శుక్రవారం పదవీబాధ్యతలు చేపట్టారు. ఇతను అన్నమయ్యజిల్లా కలెక్టరేట్‌లో ఏటగా పనిచేస్తూ బదిలీ కాగా ఇక్కడ పనిచేయు తహాశీల్దార్ మంజుల ఇటీవల పదవీవిరమణ పొందారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎల్లవేలలా ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

# వాల్మీకిపురంకు ఆర్టీసి బస్సు నడిచేనా

నిమ్మనపల్లె, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:

మండల కేంద్రమైన నిమ్మనపల్లె నుంచి వాల్మీకిపురంకు ఆర్టీసి బస్సు నడిచేనా అని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ మార్గంలో ప్రయాణీకులు వెళ్ళాలన్నా, రోగులు, విద్యార్థులు బస్సు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అదే విధంగా జిల్లా కేంద్రమైన రాయచోటికి వెళ్ళాలన్నా, పుణ్య క్షేత్రమైన తిరుమలకు వెళ్ళాలన్నా వాల్మీకిపురం మీదుగానే వెళ్ళాల్సి ఉంటుంది. సంబంధిత ఆర్టీసి అధికారులు చర్యలు తీసుకొని బస్సును నడపాలని తెలిపారు.

# నాటుసారా అమ్ముతున్న ఇద్దరు అరెస్టు

రామసముద్రం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :

మండలంలోని అరికెల పంచాయతీ గోసువారిపల్లె గ్రామ సమీపంలోని మిట్ట చింతపల్లె తాండాకు చెందిన బుడానాయక్, బాలాజినాయక్‌లు సారాయి అమ్ముతుండగా వారి ఇద్దరిని స్తానిక ఎస్ఐ చంద్రశేఖర్ అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. సారా బట్టీలను ధ్వసం చేశారు. ఎవరైనా సారానుకాచిన, అమ్మినా చట్టరిత్యా నేరం పట్టుబడితే శిక్ష తప్పదని హెచ్చరించారు.

# కోసువారిపల్లెలో ఘనంగా వైకుంఠ పాలుడి రథోత్సవం

తంబళ్లపల్లె, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండలం కోసువారిపల్లెలో వెలసిన శ్రీప్రసన్న వేంకటేశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం స్వామి వారి రథోత్సవం కార్యక్రమాన్ని భక్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం స్వామి వారి కల్యాణోత్సవం అనంతరం స్వామి వారితో పాటు శ్రీదేవి భూదేవి సమేతంగా టీటీడీ ఆలయ ప్రధాన అర్చకులు కృష్ణప్రసాద్ భట్టార్, ఆలయ అర్చకులు రమేష్‌బాబులు ఆగమ శాస్త్ర ప్రకారం మంత్రోచ్చారణలు, గోవింద నామ స్మరణం, మంగళవాయిద్యాల మధ్య ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు, దూపదీప నైవేద్యాలు సమర్పించి స్వామి వారిని రథంపై ఆసీనులను చేసి వందలాది మంది భక్తులు రథాన్ని కోసువారిపల్లె పురవీధుల్లో ఊరేగించారు. ఈ సందర్భంగా గోవింద నామస్మరణలతో భక్తులు కోలాటాలు, చెక్కబజనలు, పలు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఈ కార్యక్రమాల నిర్వహణలో టీటీడీ ఏఈవో గోపీనాథ్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ దుష్యంత్‌కుమార్‌లు పర్యవేక్షించారు.

# వ్యాధులు లేని విద్యార్థుల కోసం డీవార్మింగ్

డాక్టర్ శివప్రతాప్

పీలేరు, ఫిబ్రవరి 16 ప్రభాతవార్తః



వ్యాధులు లేని విద్యార్థులు, వారి కుటుంబం సమాజంలో మెరుగైన ఫలితాలు సాధిస్తారని అందుకు ఆరోగ్య సూచనలు విద్యార్థులు అలవర్చుకోవాలని రాష్ట్రీయ బాలల సురక్ష కార్యక్రమంలో జిల్లా అధికారి డాక్టర్ శివప్రతాప్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని కోటపల్లె జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను శుక్రవారం డాక్టర్ శివప్రతాప్ సందర్శించి బాలికల ఆరోగ్య పరిస్థితి సేవల అందుబాటుపై ఆరా తీశారు. మాప్ -యాప్‌లో భాగంగా ఆల్బెండోజల్ 400 ఎంజీ మందులు 370 మందికి పంపిణీ చేశామన్నారు. కౌమార బాలికల్లో శారీరక ఆరోగ్యం బాగుండాలని అందుకు నిర్దేశించిన దినాలలో ఐరన్ మందులు, వ్యాధినిరోధక టీకాలు వేసుకోవాలని సూచించారు. వ్యాధులు రాకుండా ముందస్తు నివారణ చర్యలు చక్కగా ఉపకరిస్తాయని తలపుల డాక్టర్ చంద్రశేఖర్ విద్యార్థులకు హితవు పలికారు. కార్యక్రమంలో చంద్రశేఖర్‌నాయక్, కొండయ్య, హెచ్ఎం, ఉపాధ్యాయులు ఏఎన్ఎంలు , ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా రథసప్తమి వేడుకలు

పీలేరు, ఫిబ్రవరి 16 ప్రభాతవార్తః



రథసప్తమి పండుగ సందర్భంగా పట్టణంలోని కోటపల్లెలో వెలసిన శ్రీపద్మావతి ఆండాల్ సమేత వెంకటేశ్వరస్వామి ఉత్సవ విగ్రహాలకు శుక్రవారం ప్రత్యేక అలంకరణలు చేసి ఆలయ అర్చకులు అభిషేకాలు, అర్చనలు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం స్వామి వారికి పల్లకిసేవ నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం అర్చకులు భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు.

# తహాశీల్దారుగా బాధ్యతలు స్వీకరణ

కలకడ, ఫిబ్రవరి 16 ప్రభాతవార్తః

కలకడ మండల తహాశీల్దారుగా శుక్రవారం ప్రియదర్శిని బాధ్యతలు స్వీకరించారు. ఈమె గతంలో నంద్యాల ఆర్డీవో కార్యాలయంలో ఏటగా పనిచేస్తూ ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఇక్కడ ఇన్‌చార్జి తహాశీల్దారుగా పనిచేస్తున్న ప్రదీప్ అన్నమయ్య జిల్లా కలెక్టర్ కార్యాలయానికి డీటీగా బదిలీ అయ్యారు.

# గంజాయితో సహా వ్యక్తి అరెస్టు

700గ్రాములు గంజాయి స్వాదీనం

మదనపల్లెక్రైం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :



పట్టణంలోని ఆర్టీసి బస్టాండు వద్ద గంజాయితో కలిగిన వ్యక్తిని అరెస్టుచేసి వారి నుంచి 700గ్రామాలు గంజాయి స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించినట్లు సిఐ యువరాజ్ తెలిపారు. పోలీసుల కథనం మేరకు వివరాలిలావున్నాయి. శుక్రవారం స్థానిక ఆర్టీసి బస్టాండు ఆవరణంలో గంజాయితో తిరుగుతున్నారని సమాచారం మేరకు నిఘా పెంచగా రాహుల్ దాస్(28) అనే వ్యక్తి గత రెండేళ్ళుగా పట్టణంలోని ఎన్‌టిఆర్ సర్కిల్ ఓ క్లినిక్‌లో మొలలు, ఫిస్టులాకు మందులు వాడుతుండేవాడని అతనికి గంజాయి అలవాటు ఉండేదని, సుబాపల్లి కెన్‌కర్‌జిల్లా చత్తీష్‌ఘడ్ నుంచి తెచ్చుకొని గంజాయి వాడుతుండేవాడని తెలిసింది. ఇందులో భాగంగా గంజాయి తీసుకొని ఆర్టీసి బస్టాండు వద్ద ఉండగా పోలీసులు అరెస్టు చేసి 700గ్రాములు స్వాధీనం చేసుకొని అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. ఈ దాడుల్లో ఎస్ఐ వెంకటసుబ్బయ్య, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ పట్టణ, రూరల్ ప్రాంతాల్లో ఎక్కడైనా గంజాయి లిక్కర్, సారాయి, పేకాట, బెట్టింగ్ అసాంఘీక కార్యక్రమాలు జరుగుతుంటే తమ దృష్టికి తేవాలన్నారు.

# ట్రాక్టర్ ఢీ కొని యువకుడు మృతి

రామసముద్రం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :



ట్రాక్టర్ ఢీ కొని యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకొంది. మండలంలోని బల్లరపల్లెకు చెందిన నారప్ప కుమారుడు రెడ్డిఅజయ్(19) ద్విచక్రవాహనంలో కేసిపల్లెకు వెళ్ళి తిరిగి వస్తుండగా ఉప్పినెల్లె గ్రామం వద్ద ట్రాక్టర్ డీకొనడంతో యువకుడు మృతి చెందాడు. దీంతో కుటుంబలో తీవ్ర విషాదం నెలకొంది. మృతదేహానికి పంచనామా నిమిత్తం పుంగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చంద్రశేఖర్ తెలిపారు.

# వైభవంగా గంగమ్మ తిరుణాలు

రామసముద్రం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :

మండలంలోని సోమయాఉలపల్లె పంచాయితీ కొర్నేళ్ళి గ్రామంలో వెలసిన అతిపురాతన గంగమ్మ తిరుణాలు, రథోత్సవం వైభవంగా జరిగాయి. ఈ వేడుకలను తిలకంచడానికి అధికసంఖ్యలో భక్తులు, స్థానికులు పాల్గొని భక్తులు మొక్కులు తీర్చుకొన్నారు.

# రథసప్తమి వేడుకలకు అంకురార్పణ

రామసముద్రం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :



మండల కేంద్రంలో వెలసిన శ్రీలక్ష్మీజనార్ధనస్వామి ఆలయంలో శుక్రవారం రథసప్తమి వేడుకలకు అంకురార్పణం జరిగింది. ఈ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు పార్థసారధి బటర్, కులశేఖర్ బటర్‌లు తెలిపారు. ప్రతిరోజూ ఒక్కో అవతారంలనో భక్తులకు స్వామి దర్శనబాగ్యం కల్పించనున్నట్లు వారు పేర్కొన్నారు. ఈనెల 23న శుక్రవారం భూదేవి సమేతంగా కళ్యాణోత్సవం, 24న రథోత్సవం నిర్వహించబడుతారని తెలిపారు.

# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన తహాశీల్దార్

రామసముద్రం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :



మండలంలోని మానేవారిపల్లె, చిన్నెపల్లె, అరికెల మినికి, కేసిపల్లె, మాలెనత్తం వంటి కేంద్రాల్లో పోలింగ్‌కేంద్రాలను తహాశీల్దార్ శ్రీనివాసులు శుక్రవారం పరిశీలించారు. ఓటింగ్ జరిగే సమయంలో తగు జాగ్రత్తలు, పరిసరాలను పరిశీలించి తగు ఏర్పాట్లు చేయడం కోసం పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు.

# నేడు డయల్ యువర్ డీఎం

పులివెందుల రూరల్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త ః

పులివెందుల ఆర్టీసీ డిపో పరిధిలో శనివరాం డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పులివెందుల డిపో మేనేజరు రామకృష్ణ తెలిపారు. ఉదయం 11.00గంటల నుండి 12.00గంటల మధ్య 9959225780 నంబరుకు ఫోన్ చేసి ప్రయాణికులు సమస్యలు, సలహాలు, సూచనలు తెలపాలని ఆయన కోరారు.

# సిద్ధం సభను విజయవంతం చేయండి

రామాపురం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:



అనంతపురం జిల్లా రాప్తాడులో ఆదివారం జరిగే సిద్దం సభను విజయవంతం చేయాలని మార్కెట్ కమిటీ ఛైర్మన్ విశ్వనాథరెడ్డి, జడ్పీటీసీ వెంకటరమణ, ఎంపీపీ జనార్ధన్‌రెడ్డిలు తెలిపారు. స్థానిక ఎంపీపీ కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మండలంలోని 13 గ్రామాల్లోని నాయకులు, కార్యకర్తలు, వైసీపీ అభిమానులు ప్రజా ప్రతినిధులు ఆదివారం రాప్తాడులో జరిగే సిద్ధం సభకు సర్పంచులు, ఎంపిటీసీలు, జడ్పీటీసీలు, మాజీ సర్పంచులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరై సభను విజయవంతం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు రవిశంకర్‌రెడ్డి, సొసైటీ అధ్యక్షులు పెద్దిరెడ్డి ఆదినారాయణరెడ్డి, సర్పంచులు నాగభూషణ్‌రెడ్డి, వెంకటరెడ్డి, నాయకులు శ్రీధర్‌రెడ్డి, ఆదిరెడ్డి, శివయ్య తదితరులు పాల్గొన్నారు.

# శివాంగ సాధకులకు పట్టణంలో ఘన స్వాగతం

పీలేరు, ఫిబ్రవరి 16 ప్రభాతవార్తః



శివమాల మండల దీక్ష (42రోజులు) చేపట్టి కడప నుంచి రెండవ హిమాలయాలుగా పేరొంది వెల్లంగిరి (కోయంబత్తూరు) పర్వతాలకు పాదయాత్రగా వెళుతున్న శివాంగ సాధకులకు శుక్రవారం ఉదయం ఇషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణ శివార్లలో ఘన స్వాగతం పలికారు. శివాంగ సాధకులు ఓం నమశ్శివాయ హరహర మహదేవ శంభోశంకర అంటూ శివనామస్మరణతో పట్టణ పురవీధుల్లో ప్రదర్శనగా బ్రాహ్మణ వీధిలోని శ్రీకాశీవిశ్వేశ్వర ఆలయం చేరుకున్నారు. ఆలయంలో తీర్థ ప్రసాదాలు స్వీకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతం శివాంగస్ఫూర్తి కార్యక్రమం జరిగింది. అందులో శివరాత్రి మాఘమాసం యొక్క పవిత్రతను భక్తులకు వివరించారు. అనంతరం శివాంగ పాదకులకు పీలేరు ఈషా ఫౌండేషన్ సభ్యులు ఘన వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో సభ్యులు విజిత్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, నవీన్, అనిత, సమరత, వెంకటరమణారెడ్డి, కాకులారం భాస్కర్‌రెడ్డి, రామకష్టారెడ్డి, శశిధర్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, శ్రీకాశీవిశ్వేశ్వరస్వామి ఆలయం ప్రధాన అర్చకులు కుమారస్వామి విశ్రాంత ప్రధానోపాధ్యాయులు రామమూర్తి, భక్తులు పాల్గొన్నారు.

# జగన్ వెన్నులో వణుకు పుట్టిస్తున్న రాజధాని ఫైల్స్ సినిమా

– తెదేపా నాయకులు వెంకటరామిరెడ్డి, విష్ణుకంచిరెడ్డి

పులివెందుల, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త ః



రాజధానిఫైల్స్ సినిమా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి వెన్నులో వణుకు పుట్టిస్తోందని పులివెందుల పట్టణ టీడీపీ మాజీ అధ్యక్షుడు మద్దూరి వెంకటరామిరెడ్డి, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి విష్ణుకంచిరెడ్డిలు అన్నారు. పులివెందులలోని టీడీపీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. రాజధానిఫైల్స్ అనే ఒక్క సినిమాను చూసి ముఖ్యమంత్రి భయపడడం ఇదే తొలిసారి అన్నారు. రాష్ట్రంలో సినిమా ఎక్కడా ప్రదర్శించకుండా అధికారులను పంపి అడ్డుకున్నారంటే జగన్ ఎంత పిరికిపందో అర్థం అవుతుందన్నారు. రైతుల బతుకుల గురించి తీసిన సినిమాను అడ్డుకునే నీచ స్థితికి జగన్ ప్రభుత్వం దిగజారడం దారునం అన్నారు. ప్రజలు అన్నీ గమనిస్తూనే ఉన్నారని, ఈ సినిమా ద్వారా ప్రజల్లో మరింత వ్యతిరేకత వస్తుందనే భయంతో వైఎస్‌ఆర్‌సీపీ కోర్టుకు వెళ్లిందని, 34వేల మంది రైతుల త్యాగాలకు వాస్తవ రూపంగా నిలిచింది రాజధానిఫైల్స్ సినిమా అన్నారు. వేల మంది రైతుల త్యాగాలను బూడిదలో పోసిన పన్నీరు చేసిన అంశాన్ని సినిమాలో కళ్లకు కట్టినట్లు చూపించారన్నారు. రాష్ట్రం కోసం, ప్రజల కోసం తీసిన సినిమాను రాష్ట్ర సీఎం అడ్డుకోవడం దారుణం అన్నారు. ఈ కార్యక్రమంలో సింహాద్రిపురం మండల సీనియర్ నాయకుడు సోమశేఖర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రాప్తాడు సిద్ధం సభను విజయవంతం చేయడం అందరి బాధ్యత

పులివెందుల టౌన్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త ః



అనంతపురం జిల్లాలోని రాప్తాడులో ఆదివారం జరగబోయే సిద్ధం సభకు ప్రతి నాయకుడు, కార్యకర్త, వైఎస్ ఆర్‌సీపీ అభిమాని హాజరై విజయవంతం చేయాలని పులివెందుల మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి అన్నారు. సిద్ధం సభకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఎన్నికల శంఖారావాన్ని ప్రారంభించనున్నారని తెలిపారు. ప్రజలందరు తమ సంపూర్ణ మద్ధతు తెలపాలని కోరారు. అనంతరం సిద్ధం సభకు మేము సిద్ధం అనే పోస్టర్లను విడుదల చేశారు.కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ వరప్రసాద్, రాష్ట్ర సివిల్ సప్లైస్ డైరెక్టరు హాల్ గంగాధర్‌రెడ్డి, కౌన్సిలర్లు కోడిరమణ, పార్నపల్లె కిషోర్, ఖాదర్‌బాషా, వైకాపా నాయకులు శ్రీరాములు, బ్యాటరీ ప్రసాద్, జేసీఎస్‌లు చంద్రమౌళి, కోఆప్షన్ సభ్యుడు చంద్రమౌళి, పద్మనాభరెడ్డి, డేనియల్, సోఫాలవీరా, తదితరులు పాల్గొన్నారు.

# షీ సంస్థ ఆధ్వర్యంలో సూర్యనమస్కారాలు



పీలేరు, ఫిబ్రవరి 16 ప్రభాతవార్తః

నెహ్రూయువజన కేంద్రం జిల్లా, షీ సంస్థ ఆధ్వర్యంలో సామూహిక సూర్యనమస్కార కార్యక్రమం, మహిళలకు సూర్యనమస్కార పోటీలు రథసప్తమి సందర్భంగా మూడు చోట్ల నిర్వహించామని షీ సంస్థ అధ్యక్షురాలు తెలిపారు. ఉదయం 5.30గంటల నుంచి సాయంత్రం 7గంటల వరకు వీఎస్ఎన్ స్మార్టుకిడ్స్ క్యాంపస్‌లో శ్రీభువన విద్యాలయంలో సంజయ్‌గాంధీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సామూహిక సూర్యనమస్కారాల కార్యక్రమం పోటీలు నిర్వహించామని షీ సంస్థ అధ్యక్షురాలు పీవీఎస్ లక్ష్మీ తెలియజేవారు. ఈకార్యక్రమంలో వీఎస్ఎన్ విద్యాసంస్థల అధినేత్రి వడ్లమూడి మాధవి సిబ్బంది వారి క్యాంపస్‌లో 9గంటలకు శ్రీభువన విద్యాలయం అధినేత్రి ఉమా రమాదేవి గుణలక్ష్మీ వారి సబ్బంది, సంజయ్ గాంధీ డిగ్రీ కళాశాలలో 10.30గంటలకు ప్రిన్సిపాల్ సుధాకర్‌రెడ్డి వారి సిబ్బంది మూడుచోట్ల పాల్గొన్నారు. వివిద రకాల సూర్య నమస్కార భంగిమలను వివిధ రకాల సూర్యనామాలతో మంత్రాలతో అందరిని ఆకర్షించే విధంగా సూర్యనమస్కారాల కార్యక్రమం మూడుచోట్ల నిర్వహించామని పీవీఎస్ లక్ష్మీ తెలియజేశారు. సూర్యనమస్కారాలు చేయడం వల్ల శరీరం ఫ్లెక్సీబుల్‌గా మారడమే కాకుండా మన దినచర్యలు భాగంగా చేసుకోవడం వలన నిత్యం మనం నిర్వహించుకునే పనులన్నింటికి చక్కగా నిర్వర్తించుకునే సామర్థ్యం కలుగుతుందని ప్రతిరోజు మంత్ర సహితంగా 12 రౌండ్లు సూర్యనమస్కారాలు చేసిన వారికి సూర్యభగవానుడి అనుగ్రహం లభించి సంపూర్ణ ఆరోగ్యంతో వర్ధిల్లుతారని తెలియజేశారు. సూర్యుడి వల్లనే ఆరోగ్యం ప్రాప్తిస్తుందని ముక్కోటి దేవతలలో ఎవరు కనిపించినా కనిపించకపోయినా సూర్యుడు మాత్రం మనకు ప్రతినిత్యం దర్శనం ఇస్తాడని ఉదయం సూర్యనమస్కారాలు చేయడం మన విధి అని తెలియజేశారు.

# వైసీపీ నుంచి టీడీపీకి 150 కుటుంబాలు చేరిక

## వైసీపీ ముఖ్యనేతలను పార్టీలోకి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే

బద్వేలు, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :



తెలుగుదేశం పార్టీలోకి రోజురోజుకు వలసలు అధికమవుతున్న నేపథ్యంలో శుక్రవారం నాటి చేరికలు ఓ ప్రత్యేకతను సంతరించుకున్నాయి. వైఎస్ రాజశేఖర్ రెడ్డి కుటుంబంతో ఎంతో సాన్నిహిత్యం ఉన్న సింగసాని పరంధామయ్య కుటుంబం నుంచి వారి కుమారులైన సింగసాని విజయ్‌కుమార్ (బుజ్జి), సింగసాని గురురాజాలతో పాటు కేశవయ్య, మరో 150 కుటుంబాలు టీడీపీలో చేరడంతో ఆ పార్టీలో ఉత్సాహం పెల్లుబుకింది. వీరి చేరికను ఆహ్వానిస్తూ మాజీ ఎమ్మెల్యే విజయ్మ మాట్లాడుతూ అనాది నుండి పార్టీల పరంగా తాము, వారు వేరుగా ఉన్నప్పటికీ ఏనాడు వారిపై ఏనాడు అగౌరవంగా ప్రవర్తించిన దాఖలాలు లేవన్నారు. తమ పార్టీలో చేరిన సింగసాని కుటుంబ సభ్యులకు తప్పక సముచిత స్థానం కల్పిస్తామన్నారు. అనంతరం బుజ్జి, గురురాజాలు మాట్లాడుతూ చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి జరుగుతుందని, అందరం కలసి నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి రోశన్న అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. కలసపాడుకు చెందిన ముఖ్య వైసీపీ నేత భూపాల్‌రెడ్డి కూడా పార్టీలో చేరారు. వీరితో పాటు అట్లూరు మండలంలో ముత్తుకూరు పంచాయతీలో 160 కుటుంబాలు వైసీపీ నుంచి టీడీపీలో చేరాయి. రైల్వే కాంట్రాక్టర్ సూర్యనారాయణరెడ్డి, అధ్యక్షులు మల్లికార్జునరెడ్డి, నరసింహారెడ్డి, నందగోపాల్‌రెడ్డిల ఆధ్వర్యంలో చేరినట్లు తెలిపారు.

# విద్యార్థుల మేధాశక్తిని పెంపొందించేందుకే సైన్స్ కళాజాత



బద్వేలు రూరల్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :

విద్యార్థులలో నైపుణ్యం మరియు మేథాశక్తిని పెంపొందించేందుకే జేవివి ఆధ్వర్యంలో సైన్స్ కళాజాతాను ఏర్పాటు చేసినట్లు ప్రధానోపాధ్యాయులు వెంకటసుబ్బారెడ్డి తెలిపారు. శుక్రవారం బద్వేలు పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాలలో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో కళాజాతా ను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉదేశించి ఆయన మాట్లాడుతూ సమాజంలో మూఢ నమ్మకాలను వమ్ముచేసేలా ప్రతి విద్యార్థి సైన్స్‌పై ఆసక్తి కలిగి ఉండాలన్నారు. అలాగే ఈ సైన్స్ ద్వారా ప్రజలకు ఉపయోగపడే ప్రయోగాలు చేయాలన్నారు. రాష్ట్ర నాయకులు మురళిధర్ మాట్లాడుతూ ప్రశ్నించడం ద్వారానే సమాజం మార్పు చెందుతుందని తెలియజేశారు. అనంతరం వైద్యులు డాక్టర్ గోపాల క్రిష్ణయ్య మాట్లాడతూ విద్యార్థి దశనుంచి విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలన్నారు. డాక్టర్ హరికిరణ్ మాట్లాడుతూ జనవిజ్ఞాన వేదిక అనేక మంచి కార్యక్రమాలు చేస్తుందని అందుకు తనవంతు సహకారం అందిస్తామన్నారు. అలాగే జిల్లా గౌరవసలహాదారు చింతంరెడి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ మనిషి తన చుట్టూ ఉన్న ప్రకృతి సంరక్షించుకోవాలని ఆ శక్తి ఒక్క మానవునికి మాత్రమే ఉందన్నారు. అనంతరం మ్యాజిక్ ప్రదర్శనతోపాటు నాటికలు, విద్య ప్రాధాన్యతను తెలుపుతూ నిర్వహించే గీతాలను అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జే.వి.వి. జిల్లా అధ్యక్షులు శ్రీరాములు, దేవదత్తం, రాష్ట్ర నాయకులు త్రిమూర్తులు, జిల్లా నాయకులు వెంకటేశ్వర్లు, మాదన విజయ్‌కుమార్, నజీమ్ బాష, భాస్కర్‌రెడ్డి, జయసుబ్బారెడ్డి తదితరులు

# 24 మద్యం బాటిళ్లు స్వాధీనం

దువ్వూరు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:

దువ్వూరుకు సమీపంలో శుక్రవారం 24 మద్యం బాటిళ్లు స్వాధీనం చ ఎస్సై శ్రీనివాసులు తెలిపారు. రాజుపాలెం మండలం వాసుదేవపురానికి చెందిన రాజేష్ అనే వ్యక్తి దువ్వూరుకు సరిహద్దులో మద్యం విక్రయిస్తుండడంతో దాడులు చేసి 24 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# రాజకీయ ఉనికి కోసమే జగనన్న ఇళ్లపై ప్రవీణ్ ఆరోపణలు

## 32వ వార్డు కౌన్సిలర్ భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి

ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:



కేవలం తన రాజకీయ ఉనికి కోసమే టిడిపి ఇన్చార్జ్ జీవి ప్రవీణ్‌కుమార్ రెడ్డి జగనన్నా ఇళ్ల నిర్మాణాలపై ఆరోపణలు చేస్తున్నారని వైసీపీ కౌన్సిలర్ భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి మండిపడ్డారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బొల్లవరంలోని జగనన్నా లే అవుట్‌లలో మొత్తం 9600మందికి ఇంటి పట్టాలు మంజూరు చేశామని, సుమారు 500 దాకా ఇంటి నిర్మాణాలు చేపట్టామన్నారు. నిజంగా జగనన్నా ఇళ్లపై లబ్దిదారులకు వ్యతిరేకత లేదనేది ప్రవీణ్‌తో లబ్దిదారులు రాకపోవడమే నిదర్శనం అన్నారు. చంద్రబాబు మంజూరు చేసిన టిడ్కో ఇళ్లకు జగనన్నా ఇళ్లకు ఎంతో వ్యత్యాసం ఉందన్నారు. టిడికి చెందిన కాంట్రాక్టర్ మునిశేఖర్ రెడ్డి దాదాపు 1300ఇళ్ల నాణ్యతతో నిర్మిస్తున్నట్లు తెలిపారన్నారు. ఇలాంటి చవకబారు ఆరోపణలు మానుకొని ప్రజల కోసం వారి సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేయాలని సూచించారు. ఇప్పటికే ప్రజలలో విశ్వాసం కోల్పోయామని టిడిపి అధిష్టానం టికెట్ ఇచ్చే పరిస్థితిలో లేదని తెలిపారు. ఇప్పటికైన మేలుకొని క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలపట్ల చిత్తశుద్ధితో పోరాటం చేసి ప్రజాభిమానం పొందాలన్నారు.

# రాచమల్లు భూదాహానికి దేవుడి భూములు సైతం స్వాహా

## మాజీ ఎమ్మెల్యే వరద



ప్రొద్దుటూరు అర్బన్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:

ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి దేవాలయ భూములలో రోడ్లు వేసి భూమిని ఆక్రమించుకున్నారంటూ అందుకు నిరసనగా ప్రొద్దుటూరు ప్రజల ఆస్తులను కాపాడుకోవాలంటూ స్థానిక నెహ్రూ రోడ్డులోని కార్యాలయం నుండి గాంధీ రోడ్డు, టీబీ రోడ్డు, శివాలయం రోడ్డు మీదుగా శుక్రవారం మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి, నంద్యాల కొండారెడ్డిల ఆధ్వర్యంలో టిడిపినాయకులు, ఆయన అనుచరులు తహసీల్దార్ కార్యాలయం దగ్గరకు ర్యాలీగా వెళ్లి నిరసన తెలిపి ప్రభుత్వ భూములను కాపాడాలని తహసీల్దార్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే రాచమల్లు అక్రమాలకు, అవినీతికి అంతులేకుండా పోయిందని, గుట్కా, మట్కా, క్రికెట్ బెట్టింగుల వంటి అసాంఘీక కార్యక్రమాలకు యదేచ్ఛగా పాల్పడడమే కాకుండా ప్రస్తుతం తన కొత్త ఇటి వద్ద నుంచి పాత ఇంటి వద్దకు దేవాదాయ భూములలో రోడ్డు వేసి ఆక్రమించుకోవాలని పన్నాగం పన్నాడని ఇటువంటి అక్రమాలకు దౌర్జన్యాలను తాము చూస్తూ ఊరుకోబోమని ఇప్పటికైన సంబంధిత అధికారులైన, దేవదాయ శాఖ, రెవెన్యూ శాఖలు ఆయనపై చర్యలు తీసుకోవాలని లేకపోతే తాను కోర్టులకైన ఆయన దుర్వినియోగాలకు అడ్డుకట్ట వేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, మాజీ మున్సిపల్ చైర్మెన్ ఆసం రఘురామిరెడ్డి, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు, మాజీ సర్పంచ్‌లు, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆరోగ్య సురక్ష ద్వారా ప్రజలకు వైద్య సేవలు

దువ్వూరు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:



జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని వైద్యాధికారులు డా. హేమలత, శ్రీలలిత, నాగయ్యలు తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని ఎడమడక గ్రామ సచివాలయంలో జగనన్న ఆరోగ్యసురక్ష-2 వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి గ్రామ సచివాలయం పక్కనే వైఎస్ఆర్ హెల్త్‌క్లినిక్ ఉందని అక్కడ 8 రకాల వైద్య పరీక్షలు నిర్వహించి 64 రకాల మందులు ఇవ్వడం జరుగుతుందని గతంలో రక్త పరీక్షలు చేసుకోవాలంటే దూరం వెళ్లాలని ప్రస్తుతం వైఎస్ఆర్ హెల్త్‌క్లినిక్‌లో జరుగుతాయన్నారు. ఈ శిబిరంలో సుమారు 390 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. అలాగే కంటి వైద్య సహాయకుడు చంద్రమౌళి 26 మందికి కంటి పరీక్షలు నిర్వహించి వారిలో 5మందికి అద్దాలు, ఒకరికి శుక్లం ఆపరేషన్ అవసరమన్నారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది రాజకుమారి, విజయ్‌కుమార్, విజయకుమారి, సువర్ణ, రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# సిద్ధం సభను జయప్రదం చేయండి

## వైకాపా నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిస్సార్ అహ్మద్

మదనపల్లె, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :



అనంతపురం జిల్లాలోని రాప్తాడ్‌లో 18న ఆదివారం జరిగే సిద్ధం బహిరంగ సభను జయప్రదం చేయాలని వైకాపా నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్ తెలిపారు. శుక్రవారం సొసైటికాలనీలోని వైకాపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నిర్వహించే సిద్ధం సభకు నియోజకవర్గంలోని నిమ్మనపల్లె, రామసముద్రం, రూరల్ మండలం, మున్సిపాలిటి పరిధిలోని వైకాపా కార్యకర్తలు, నాయకులు సిద్ధం సభకు తరలిరావాలని కోరారు. ప్రభుత్వం నాలుగన్నరేళ్ళుగా చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఈ సిద్ధం సభను నిర్వహించడం జరుగుతోందన్నారు. ప్రతి గ్రామం నుంచి సిద్ధం సభకు తరలివచ్చే వారికి బస్సుసౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే దేశాయ్ తిప్పారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నరేష్‌కుమార్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి, రాష్ట్ర ఖనిజసపంద ఛైర్‌పర్సన్ షమీంఅస్లాం, మార్కెట్‌యార్డు ఛైర్మెన్ తట్టి శ్రీనివాసులురెడ్డి, జడ్పిటిసి ఉదయ్‌కుమార్, ఎంపిపి వెలుగు రెడ్డమ్మ, సర్పంచ్‌లు, మున్సిపల్ వైస్‌ఛైర్మెన్‌లు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# వాలంటీర్ సేవలు అభినందనీయం

## - ఎమ్మెల్యే చింతల

కలికిరి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:



మండలంలోని గ్రామ పంచాయతీలలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు సకాలంలో అందిస్తున్నారని వాలంటీర్ల సేవలు అభినందనీయమని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం కలికిరి మండల కేంద్రంలోని యూపీ స్కూల్లో వాలంటీర్ల వందన కార్యక్రమం, డ్వాక్రా మహిళల ఆసరా కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఈ వాలంటరీ వ్యవస్థ ద్వారా గ్రామీణ ప్రజలకు సేవలు సులభతరం చేసి సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా చర్యలు చేపట్టారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. జరగబోయే ఎన్నికల్లో వాలంటీర్లు ఓ సైనికుల్లా పని చేసి మళ్లీ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేలా కృషి చేయాలని వాలంటీర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో కలికిరి మండలం ఎంపీపీ నూర్జహాన్, జడ్పీటీసీ పద్మజా లోకవర్దన్, ఎంపీడీవో రామకృష్ణ, ఈవోఆర్డీ పరశురాం, పలు శాఖల అధికారులు, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బాబు ష్యూరిటి భవిశ్యత్తుకు గ్యారెంటీలో ప్రవీణ్‌కుమార్ రెడ్డి

ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:



ప్రొద్దుటూరు పురపాలక సంఘం పరిధిలోని 27వ వార్డు రామేశ్వరం ప్రాంతంలో మాజీ కౌన్సిలర్ సీతారామిరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన బాబుష్యూరిటి భవిశ్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో టిడిపి ఇన్చార్జ్ జీవి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ప్రతి ఇంటికి వెల్లి తెలుగుదేశం పార్టీ ప్రకటించిన ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ సంబంధించిన కరపత్రాలు పంపిణి చేశారు. కార్యక్రమంలో వార్డు ఇంచార్జ్ బోగా లక్ష్మినారాయణమ్మ, 41వ వార్డు ఇన్చార్జ్ శూలం శివప్రసాద్, స్థానిక టిడిపి నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

# డిమాండ్ల సాధన ఉద్యమానికి సిద్ధం

## ఎన్జీఓ ప్రెసిడెంట్ రఘురాం రెడ్డి

ప్రొద్దుటూరు అర్బన్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:



ఏపీ ఎన్జీఓస్ అసోసియేషన్ తాలుకా అధ్యక్షుడు కేజే రఘురాం రెడ్డి ఆధ్వర్యంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు పట్టీలు ధరించి విధులు నిర్వహించి మధ్యాహ్నం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కేజే రఘురామి రెడ్డి సభను ఉద్దేశించి మాట్లాడుతూ 15న్యాయమైన డిమాండ్లను సాధించుకోవడానికి ఎంతవరకైన పోరాడుతామన్నారు. ఏపీ జేఏఈసి ఆధ్వర్యంలో, కడప జేఏసీ ఆదేశానుసారం ఈ కార్యక్రమానికి హాజరైన ప్రతి ఉద్యోగికి, ప్రతి కార్మికునికి, ప్రతి విశ్రాంత ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ కన్వీనర్ రామసుబ్బయ్య, ఎస్టీయూ యూనియన్ నుండి రషీద్‌ఖాన్, ఏపీటీఎఫ్ నుండి కృష్ణారెడ్డి, విశ్రాంత ఉద్యోగుల సంఘం నుంచి చెన్నారెడ్డి, వెంకటయ్య, క్లాస్‌ఫోర్ అసోసియేషన్ నుండి సుబ్బయ్య, పాపిరెడ్డి, ఉమెన్స్ విత్ అసోసియేషన్ నుండి జయమ్మ, ఏపీ ఎన్జీఓస్ అసోసియేషన్ నుండి వైస్ ప్రెసిడెంట్ జయంతికుమారి, సంధ్య, మధు, శివ రామానుజం, ప్రభాకర్, జాయింట్ సెక్రటరీ నాగార్జున పెద్దసంఖ్యలో డిపార్ట్‌మెంట్ ఉద్యోగులు స్వచ్ఛందంగా పాల్గొన్నారు.

# చెర్లోపల్లె పంచాయతీలో వీధిలైట్లు మరమ్మతులు

చిట్వేలి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:



చిట్వేలి మండల పరిధిలోని చెర్లోపల్లి గ్రామ పంచాయతీలో వీధిలైట్లు మరమ్మతులను వంద శాతం పూర్తి చేశామని పంచాయతీ కార్యదర్శి కేశవరెడ్డి తెలిపారు. శుక్రవారం గ్రామంలోని అన్ని వీధుల్లో పని చేయని లైట్లను తొలగించి కొత్తవి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పన్నులను పూర్తి స్థాయిలో వసూలు చేశామని, చెత్త బుట్టలను అన్ని కుటుంబాలకు పంపిణీ చేశామన్నారు. పరిసరాల పరిశుభ్రతపై గ్రామంలో సర్పంచ్ ఈశ్వరయ్య పర్యవేక్షణలో ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించామన్నారు.

# ఘనంగా రథసప్తమి వేడుకలు

## - శ్రీవారి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ

పులివెందుల రూరల్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త ః



పులివెందులలో రథసప్తమి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేంకటేశ్వరస్వామి ఉత్సవ విగ్రహాన్ని పూలంగళ్ల కూడలి వద్ద ఉంది సూర్యకిరణాలు తాకగానే ప్రత్యేక పూజలు చేశారు. ఈ వేడుకను తిలకించేందుకు పెద్దసంఖ్యలో భక్తులు తరలివచ్చారు. పట్టణంలోవెలసిన శ్రీపద్మావతి సమేత కల్యాణ వేంకటరమణస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ చేశారు. సాయంత్రం సేనాధిపతి ఉత్సవము నిర్వహించారు.

# పురాతన మల్లేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తాం

## ఈఓ కొండారెడ్డి

గాలివీడు, ఫిబ్రవరి 16(ప్రభాతవార్త):



గుండ్లచెరువు గ్రామంలోని శ్రీ మల్లేశ్వరస్వామి శివాలయ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తామని ఈఓ కొండారెడ్డి తెలిపారు. శుక్రవారం మండలంలోని గుండ్లచెరువు గ్రామంలో దుర్గమ్మచెరువు దగ్గర వెలసిన అతి పురాతనమైన శ్రీ మల్లేశ్వరస్వామి శివాలయాన్ని గ్రామస్తులతో కలిసి ఆయన సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇప్పటికే దేవాదాయ శాఖలో ఈ ఆలయం ఉన్నందున ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి ఆలయ అభివృద్ధికి అన్ని విధాలుగా చర్యలు చేపడతామన్నారు. శిథిలావస్థకు చేరిన ఈ ఆలయం చుట్టూ గత వారం రోజులుగా గ్రామస్తులు, యువకులు పిచ్చిమొక్కలను తొలగించి శుభ్రంచేశారు. అనంతరం ఆయన గాలివీడు పట్టణంలోని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని కమిటీ సభ్యులతో కలిసి సందర్శించారు.

# కోదండరామాలయంలో వైభవంగా రథసప్తమి వేడుకలు

ఒంటిమిట్ట పిబ్రవరి 16 ప్రబాతవార్త:



స్థాని క కోదండ రామాలయంలో శుక్రవారం రథసప్తమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేకువ జామునే ఆలయ అర్చకులు వీణ రాఘవాచార్యులు, శ్రావన్, పవన్‌కుమార్, మనోజ్‌కుమార్‌లు మూలవిరాట్‌లకు అభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ రకాల పూలతో ఆలంకరించారు. ఆనంతరం ఉత్సవ మూర్తులను ప్రత్యేకంగా ఆలంకరించారు. తరువాత గ్రామోత్సవం నిర్వహించారు. రదసప్తమి సందర్భంగా రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి భక్తులు విచ్చేసి కోదండరామున్ని దర్శించుకున్నరు. ఈసందర్బంగా ఆలయ ఆదికారులు భక్తులకు ఎలాంటి ఇబ్బ ందులు కలుగకుండా తగిన ఏర్పట్లు చేశారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఆదికారులు నవీన్, ప్రవీణ్‌కుమార్‌రెడ్డి , సిబ్బంది పాల్గోన్నరు.

# నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపిన ఉద్యోగులు

కడప కార్పొరేషన్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:



ప్రభుత్వ ఉద్యోగులకు 30% ఐఆర్ తక్షణమే ఇవ్వాలని జిల్లా జేఏసీ ఛైర్మన్ బి.శ్రీనివాసులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల ఐక్య కార్యాచరణ సమితి (జేఏసీ) పిలుపు మేరకు మూడో రోజు శుక్రవారం కడప తహసీల్దారు కార్యాలయం ఎదుట భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఏపీజేఏసీ ఛైర్మన్ బి.శ్రీనివాసులు, యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజా, జేఏసీ కన్వీనర్ రవికుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం 4 సంవత్సరాల నుంచి ఉద్యోగులకు రావాల్సిన అన్ని డిమాండ్లు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. 12వ పీఆర్సీ అమలు చేయాలన్నారు. బకాయిలు, జీపీఎఫ్, ఏపీజీఎల్ఐ, డీఏ, పీఆర్సీ అరియర్స్, ఓపీఎస్ అమలు చేయాలన్నారు. కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలన్నారు. ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని లేని పక్షంలో 17, 20 తేదీల్లో ర్యాలీ నిర్వహించి ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు తిమ్మారెడ్డి, నిత్య పూజయ్య, బ్రహ్మానందరెడ్డి, బాల పుల్లయ్య, వాసన్, నరేంద్ర, చిన్నయ్య, సైలేశ్వర్‌రెడ్డి, పద్మనాభం, మోహన్‌రెడ్డి, కాటమయ్య, నాయకులు శ్రీనివాసులు, నాగార్జున, బాలయ్య, భూషణం, పెన్షనర్ల అసోసియేషన్ నాయకులు రాధాకృష్ణ, కృష్ణకుమారి, అరుణమ్మ, జానకీ తదితరులు పాల్గొన్నారు.

# రభీలో సాగు చేసిన పంటలకు ఈక్రాప్ చేయించాలి

## - వ్యవసాయ సంయుక్త సంచాలకులు చంద్ర నాయక్

లక్కిరెడ్డిపల్లె, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:



రభీ సీజన్‌లో రైతులు ఏ పంటలైనా సాగు చేసినా ఆ పంటలకు ఈ క్రాప్ తప్పనిసరిగా చేయించాలని అన్నమయ్య జిల్లా వ్యవసాయ సంయుక్త సంచాలకులు చంద్ర నాయక్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక వ్యవసాయ కార్యాలయంలో రామాపురం లక్కిరెడ్డిపల్లె, గాలివీడు, వీరబల్లి మండలాలకు చెందిన రైతు భరోసా సిబ్బందికి సమావేశం నిర్వహించారు. పంట సాగు చేసిన రైతు ఈకేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని దీని వలన పీఎం కిసాన్ పథకం కింద ప్రతి రైతుకు రూ.2వేలు తమ ఖాతాలో జమ అవుతాయని తెలిపారు. ప్రతి రైతు నుంచి ఈనెల 21వ తేదీ లోపు ఈ క్రాప్ బుకింగ్, ఈకేవైసీ తప్పకుండా చేయించాలన్నారు. తద్వారా కలిగే ప్రయోజనాలు వివరించారు. ప్రతి రైతు భరోసా కేంద్రంలో పని చేస్తున్న క్షేత్రస్థాయి సిబ్బంది పొలాల వద్దకు వెళ్లి రైతులు సాగు చేసిన పంటలను పరిశీలించి ఈ క్రాప్ బుకింగ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లె సహాయ సంచాలకులు జయరాణి, ఏవో రమేష్‌బాబు, రావు, ఏఈవోలు కరోలిన్, అనూష, ఏఈ చాంద్‌బాషా, నాలుగు మండలాల రైతు భరోసా కేంద్రాల క్షేత్రస్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

# వేంపల్లెలో నిరసన

వేంపల్లె, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త ః



కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా గ్రామీణ భారత్ సమ్మెలో భాగంగా వేంపల్లెలో శుక్రవారం బీఎస్ఎన్ఎల్ కార్యాలయం ఎదుట నిరసన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా డిప్యూటి జనరల్ సెక్రెటరీ కేసీ బాదుల్లా, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బల్లారపు రామాంజనేయులు, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి వెంకట్రామ్, సహాయ కార్యదర్శి బ్రహ్మాలు మాట్లాఉడతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంబి స్తున్న విదానాల మూలంగా నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతు న్నాయన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేయవద్దని, దేశసంపద ను కార్పొరేట్ సంస్థలకు దోచిపెడుతోందన్న విధానాలకు స్వస్తి చెప్పాలని, పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలన్నారు.

# వైభవంగా రథసప్తమి వేడుకలు



బద్వేలు రూరల్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :

పట్టణంలోని సిద్ధవటం రోడ్డులో వెలసిన శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సహిత శ్రీ వెంకటేశ్వరస్వామి, అభయాంజనేయ స్వామి దేవాలయంలో శుక్రవారం రథసప్తమి వేడుకలను వైభవంగా ఆలయ అర్చకులు వీరేశాచార్యులు ఆధ్వర్యంలో నిర్వహించారు. రథసప్తమి సందర్భంగా తెల్లవారుజామునేంచే భక్తాదులందరూ భక్తి, శ్రద్దలతో స్వామి వారిని దర్శించుకుని కాయ. కర్పూరం సమర్పించుకుని తమ భక్తిని చాటుకున్నారు. అనంతరం సూర్య భగవానునికి ప్రత్యేక పూజలు, హారతులను నిర్వహించారు. స్వామివారికి వెండి ఆభరణాలు చేయించిన కనమర్లపూటి లక్షుమయ్య, పోకల వెంకటరమణారెడ్డి, కుప్పం సుధాకర్ కుటుంబ సభ్యులకు ఆలయ నిర్వాహకులు వల్లంకొండు వెంకటరమణ, కమిటి సభ్యులు నిమ్మకాయల గురివిరెడ్డి, గొడిసిపాటి అంకయ్యతో పాటు పలువురు భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి శాలువాతో సత్కరించి వారికి అభినందనలు తెలిపారు. రథసప్తమి వేడుకలలో మున్సిపల కమిషనర్ క్రిష్ణ, కన్వీనర్ యద్దారెడ్డిలు, వార్తసర్క్యులేషన్ మేనేజర్ వెంకటేశ్వరరావు, బాలాజీ గ్రూపు ఎండీ కేవీ.సుబ్బారావు, పబ్బుతి సత్యనారాయణ, పెద్ది మెస్స్‌వేర్ పెద్ది సుధాకర్, పి. నరసింహా యాదవ్, పత్తి కుమార్, మెంటా నాగేంద్ర, కనుమర్లపూటి రాజా, వినోద్, పత్తి సూర్యప్రభ తో పాటు పలువురు భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. వారికి స్వామివారి సన్నిధిలో సత్కరించి స్వామివారి ప్రసాదాలు అందజేశారు.

# ఏడు వాహనాలపైన ఊరేగిన శ్రీనివాసుడు

## కన్నుల పండుగగా రథసప్తమి వేడుకలు

బద్వేలు రూరల్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :



పట్టణంలోని నెల్లూరు రోడ్డులో వెలసిన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో ఈవో శివయ్య, ఆలయ ట్రస్ట్‌బోర్డు ఛైర్మన్ బాదిరెడ్డి వెంకటరామిరెడ్డి పలువురు కమిటి సభ్యుల ఆధ్వర్యంలో రథసప్తమి వేడుకలను కన్నుల పండువగా నిర్వహించారు. తెల్లవారుజామునుంచే పట్టణ పరిసర ప్రాంత ప్రజలందరూ స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం సూర్య ప్రభ వాహనం, శేష వాహనం, హనుమంత వాహనం, గరుడ వాహనం, అశ్వ వాహనం, గజ వాహనం, చంద్రప్రభ వాహనం ఏడు వాహనాలలో స్వామివారిని ఊరేగింపు కార్యక్రమాన్ని పలువురు ఉభయదాతలు, భక్తుల మధ్య పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం ప్రముఖ కాంట్రాక్టర్ పల్లె సుబ్బారెడ్డి, సతీమణి వెంకటసుబ్బమ్మ కుటుంబ సభ్యుల సహకారంతో అల్పాహారం, అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఆలయ ట్రస్ట్‌బోర్డు ఛైర్మన్ బాదిరెడ్డి వెంకటరామిరెడ్డి భక్తులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు కేవీ.సుబ్బారావు, ఆలయ సిబ్బంది రాజు, సాంబయ్య, కొండయ్యతో పాటు కొండారెడ్డి, నారాయనరెడ్డి, ఎ ర్రంరెడ్డి, పబ్బుతి సత్యనారాయణ, హజరత్, శ్రీధర్, చెంచురత్నంతో పాటు పలువురు భక్తులు, ఆలయ ధర్మకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికి మీటరు ఉండాలి

## - అక్రమ విద్యుత్తు వాడకూడదు - నాణ్యమైన విద్యుత్తు అందించాలి

రామాపురం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:



ప్రతి ఇంటికి విద్యుత్తు మీటర్లు ఉండాలని మీటర్లు లేని అక్రమ విద్యుత్తును వాడకూడదని విద్యుత్తు శాఖాధికారి ఎస్సీ రమణ అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన రామాపురంలోని రహదారులు భవనాల శాఖ అతిథి గృహంలో మండల స్థాయి విద్యుత్తు శాఖాదికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన విద్యుత్తును అందించాలని ఆయన సూచించారు. ప్రస్తుతం వేసవి కాలం వస్తున్నందున ట్రాన్స్‌ఫార్మర్లు కాలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని విద్యుత్తు ఆటంకం కలగకుండా విద్యుత్తు లైన్లలో ఎక్కడా ట్రిప్ కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. స్తంభాలను ఎత్తుగా ఉన్న లైన్లను సరి చేయాలని అధికారులకు సూచించారు. రానున్న పదో తరగతి ఇంటర్ పరీక్షలనఉ దృష్టిలో ఉంచుకొని పరీక్ష కేంద్రాల వద్ద విద్యుత్తు అంతరాయం లేకుండా చూడాలన్నారు. విధుల్లో సిబ్బంది నిర్లక్ష్యం చేస్తే వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో రాయచోటి డివిజన్ ఎగ్జిక్యూటీవ్ ఇంజినీరు చంద్రశేఖర్‌రెడ్డి, ఏడీఏ విజయకుమార్‌రెడ్డి, రామాపురం విద్యుత్తు శాఖాధికారి వరప్రసాద్‌రెడ్డి, వీరబల్లి ఏఈ రమేష్‌బాబు, లక్కిరెడ్డిపల్లె ఏఈ హరిప్రసాద్, అకౌంట్స్ అధికారులు విద్యుత్తు శాఖ లైన్‌మెన్లు, సిబ్బంది పాల్గొన్నారు.




వార్త విలేకరులు కావలెను

వార్త దినపత్రిక నందు పనిచేయుటకు క్రింద తెలిపిన మండలాల వారిగా అనుభవజ్ఞులైన విలేకరులు కావలెను.

కడప జిల్లా
కడప కలెక్టరేట్, వల్లూరు, అట్లూరు, కాశినయన.

అన్నమయ్య జిల్లా
పుల్లంపేట, నందలూరు, సుండుపల్లి, గుర్రంకొండ, వాయల్పాడు, పెనగలూరు.

సంప్రదించవలసిన చిరునామా:
వార్త ప్రాంతీయ కార్యాలయం, రాజీవ్‌పార్కు దగ్గర, హౌసింగ్‌బోర్డు కాలని, కడప. సెల్: 9848787289, 8919566086.
ఇంటర్వ్యూ తేది: 19-02-2024 (సోమవారం)